102198

సంపుటం 11 సంచిక 101

రిజిస్టర్ నెం. నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

4---6--58 హైదరాబాదు బుధవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

ప్రీమియర్ ట్యుటోరియల్ ఇన్‌స్టిట్యూట్
నాంపల్లి స్టేషన్‌రోడ్; హైదరాబాద్.
అనుభవశాలురైన తెలుగు తెలిసిన పండితులచే బోధన చేయబడును; ఆంధ్రమెట్రిక్ క్లాసులు ప్రారంభమైనవి.
త్వరపడి చేరండి!
యస్. యల్. పతి
బి.ఏ. ఆనర్స్.
ప్రిన్సిపాల్.

పుణ్యానికి పోబోతే పోలీసుల అరెస్టు

అహ్మదాబాద్, జూన్ 3: గృహాన్నిత్యాగంచేసి, చిరకాల నిరుద్యోగ బాధనుండి విముక్తుడు కావడానికి ఒక సన్యాసినుండి మంత్రోపదేశంపొంది తపస్సుకు పూనుకొన్న దయాభాయి అనే సంసారి చివరకు అహ్మదాబాద్ భిక్షుక గృహంలో నివసించాల్సి వచ్చింది. ఆతడు తపస్సుకు పూనుకొని సాగిస్తుండగా పోలీసులాతనిని చెవిటి- మూగ- పిచ్చివానిగా తలపోసి అరెస్టుచేసి నిన్న అహ్మదాబాద్ భిక్షుక గృహానికి తెచ్చారు. ఇంకా ఆతడు తపస్సు రెండేళ్ళు చేయాల్సి ఉందట. తపోభంగానికి ఒప్పుకోక శ్రీ దయాభాయి తనస్థితిఅంతా ఒక చీటిమీద వ్రాసి భిక్షుకగృహం సూపరింటెండెంటుకు అందజేశాడు.

ఎగువసభ అధ్యక్షుడూ, సభానాయకుడూ తెలంగాణనుండే

మంత్రి వర్గంలోకి మరోయిద్దరిని శ్రీ సంజీవ రెడ్డి తీసుకొన వచ్చునని సూచన

హైదరాబాద్, జూన్ 2

ప్రతిపాదిత ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడూ, సభానాయకుడూ కూడా తెలంగాణ సభ్యులనుండే ఎన్నుకోబడుతారని కాంగ్రెసు వర్గాల ద్వారా తెలియవచ్చిందని యు. పి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

90మంది సభ్యులుండే యీ లెజిస్లేటివ్ కౌన్సిల్ (ఎగువసభ) జూలై 1న ఏర్పడుతుంది. ఈ సభ ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 12గురు సభ్యులుగల తన మంత్రివర్గంలోకి మరిద్దరిని చేర్చుకొంటారని తెలుస్తున్నది.

ఆయన తెలంగాణనుండి ఒకరిని, ఆంధ్రనుండి ఒకరిని మంత్రివర్గంలోనికి తీసుకోవచ్చు. కొత్తగా నియమించబడే తెలంగాణ మంత్రి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు సభానాయకుడుగాకూడా వ్యవహరిస్తారు.

ఎగువ సభలో మెజార్టీని సాధించగలమని కాంగ్రెసు విశ్వసిస్తున్నది. స్థానిక సంస్థల నియోజక వర్గాలలోని 31 స్థానాలలో 27 స్థానాలకూ, అసెంబ్లీ నియోజక వర్గాలలోని 31 స్థానాలలో 21 స్థానాలకూ పోటీ చేస్తున్న కాంగ్రెసుకు 302 సభ్యులుగల అసెంబ్లీలో 205 గురు సభ్యులున్నారు.

అయితే కాంగ్రెసు పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాలకు అభ్యర్థుల్ని నిలపలేదు. 16గురు సభ్యులు ఈ నియోజక వర్గాలనుండి ఎన్నుకోబడుతారు. గవర్నర్ 12గురిని నామినేట్ చేస్తారు. (యు.పి.ఐ.)

నేపాల్ ప్రభుత్వానికి సలహా సమితి

ఖాట్మండు, జూన్ 3

నేపాల్ ప్రభుత్వానికి సలహా ఇచ్చుటకు 91 సభ్యులతో ఒక సలహా సంఘం ఏర్పరచబడినది. కొత్త పార్లమెంటు ఎన్నికయేవరకు ఈ సలహా సంఘం అస్తిత్వంలో ఉండగలదు.

తల్లిపిల్లల ఆత్మహత్య

నెల్లూరు, జూన్ 3

నెల్లూరు, పెదుగుపాడు స్టేషన్ల మధ్య గతరాత్రి రైల్వే లైనుపైపడి ఒకతల్లి తనఇద్దరి పిల్లలతో సహా ఆత్మహత్యచేసుకొన్నది.

వారిపై రైలు వెళ్ళడంతో చనిపోయారు. కుమార్తెలిద్దరి వయస్సులు 5,1 సంవత్సరాలు వారిమృతదేహాలు గుర్తించబడలేదు. దారిద్ర్యం వలన వారు ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలుస్తున్నది. (యు. పి.ఐ)

వచ్చే ఫిబ్రవరి 18 నుండి నేపాలులో మొదటి జనరల్ ఎన్నికలు

ఖాట్మండు, జూన్ 3

నేపాల్‌లో వచ్చే యేడాది జరిగే మొట్టమొదటి జనరల్ ఎన్నికలు కులమత వర్గ వర్ణ వివక్షతలేని వయోజన ఓటింగ్ పద్ధతినిజరుగుతాయని నేపాల్ ప్రభుత్వం ఒకచట్టాన్ని ప్రకటించింది.

నేపాల్‌లో 8.5 మిలియన్‌ల ప్రజలున్నారు.

ఓటరుగా నమోదు కావడానికి వయఃపరిమితి 21 కనీసం ఉండాలనీ, అభ్యర్థిగా నిలువడానికి వయఃపరిమితి 25 కనీసం ఉండాలనీ నేపాల్ ప్రజాప్రతినిధుల చట్టంలో స్పష్టంచేయబడినది. రహస్యంగా ఓటింగ్ ఉంటుంది

ఎన్నిక తగాదాల పరిష్కారానికే గాక ఎన్నికల నిర్వహణకు పోలింగ్ బూత్‌ల ఏర్పాటుకుఉద్దేశించి ముగ్గురు సభ్యులుగల ట్రిబ్యునల్ కూడా చట్టప్రకారం ఏర్పడుతుంది.

ఈ యేడాదే సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు జరుగాలని నేపాల్‌లో అందోళన జరిగిఉన్న విషయం పాఠకులకు తెలిసినదే. దానిపై నేపాల్ రాజు మహేంద్ర దేశమంతటాగల రాజకీయ పక్షాల నాయకులతో మంతనాలుజరిపి వచ్చే ఏడు ఫిబ్రవరి 18 నుండి ఎన్నికలు ప్రారంభమయ్యేట్లు నిర్ణయించారు.

నేపాల్ సైనికశాఖవారు నిర్మించిన 40 వేల ఉక్కు బ్యాలెట్ పెట్టెలు అప్పుడే జిల్లాలకు పంపబడినాయి.

ప్రేమికుల ఆత్మహత్య

అహ్మదాబాద్, జూన్ 3

మృతిచెందిన ఒక పోలీసు ఉద్యోగి భార్య శ్రీమతి సుశీలా బహెన్ దేవీ ప్రసాద్ జోషి (30), స్థానిక వ్యాపారస్తుడు శ్రీ హిమేంద్ర దశరథలాల్ (32) లు కొన్నాళ్ళుగా సన్నిహితంగా ఉండి ప్రేమించుకుంటున్నారనీ వారు ఎందుకో ఆత్మహత్యకు తలపడి ఈవేళ బట్టలకు నిప్పంటించుకొని చనిపోయారనీ తెలుస్తున్నది. ఈవేళ యిద్దరూ తగులబడిపోతున్న వస్త్రాలతో సహాయము కోసం ఎలుగెత్తుతూ శ్రీమతి జోషి ఇంటిలోనుండి బయటకు పరుగెత్తుతూ వచ్చారు. నలుగురూచేరి వారిని ఆసుపత్రికిచేర్చారుగాని కాల్పులతో వారు చనిపోయారు. వారున్న గదిలో ఖాళీ కిరోసిన్ టిన్ను లభించింది.

ఫ్రాన్సుతో అమెరికాకు సన్నిహిత సంబంధాలు

ఏర్పడగలవని డల్లెస్ ఆశాభావం

వాషింగ్టన్, జూన్ 3

డిగాలీ నాయకత్వంలోగల కొత్త ఫ్రెంచి ప్రభుత్వంతో అమెరికాకు సన్నిహిత సుహృద్భావ సంబంధాలుండగలవనే ఆశాభావాన్ని అమెరికా విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ వెలిబుచ్చారు.

రెండు, మూడు రోజులలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అణుప్రయోగాల నిలుపుదల విషయమై సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ వ్రాసిన చివరి లేఖకు జవాబివ్వగలడని డల్లెస్ వెల్లడిచేశారు. ఈ జవాబు వ్రాయడానికి ముందు బ్రిటన్, ఫ్రాన్సు తదితర మిత్ర దేశాలతో సంప్రతించడం జరుగుతుందని ఆయనన్నారు.

పొగాకు కార్మికుల సమ్మె విరమణ

గుంటూరు, జూన్ 3

మేనేజిమెంటుకు, వర్కర్లకు మధ్య నేడు ఒప్పందం కుదిరినందున నేషనల్ టొబాకో కంపెనీ వర్కర్లు 1800 మంది గత 15 దినాలుగా సాగిస్తున్న సమ్మెను రేపు విరమిస్తున్నారు.

రేపు 500 మంది మహిళా కార్మికుల్ని తీసుకొని ప్రస్తుతపు స్టాకులు పూర్తి అయ్యేవరకు పనిలో ఉంచుకోడానికి మేనేజిమెంటు అంగీకరించింది. సీనియార్టీనిబట్టి అవసరమైనంత మంది వర్కర్లనే తీసుకోడానికి మేజిమెంటుకు హక్కులివ్వబడ్డాయి.

ఈ సమ్మె సందర్భంగా సాగించబడిన సత్యాగ్రహంలో 12 మంది మహిళలతోపాటు 32 గురు అరెస్టయ్యారు.

డిగాలీతో అల్జీరియాలోని ఫ్రెంచి సేనాని చర్చలు

నేడే అల్జీర్స్‌కు ఫ్రెంచిప్రధాని ప్రయాణ మౌతున్నట్లు అధికారప్రకటన

ప్యారిస్, జూన్ 3

ఫ్రెంచి ప్రధాని ఛార్లెస్ డిగాలీ యీవేళ అల్జీరియాలోని ఫ్రెంచి సేనాని జనరల్ రఫూల్ సలాన్‌తో 15 నిముషాలపాటు చర్చలు జరిపాడు. సలాన్ యీవేళనే అల్జీర్స్‌నుండి బయలుదేరి ప్యారిస్ వచ్చాడు.

అల్జీర్స్‌నుండి సలాన్‌తోపాటు జనరల్ జౌహాద్, జనరల్ డ్యూలక్‌లు కూడా ప్యారిస్‌వచ్చారు. ఈ ముగ్గురు సైనికాధికారులూ ప్యారిస్‌కు సివిలియన్ దుస్తులతోనే వచ్చారు. ఫ్రెంచి ప్రధాని డిగాలీ విడిసిఉన్న హోటల్ మాటినాన్ గేట్లవద్ద వారిని విలేఖరులు ఎన్నివిధాల ప్రశ్నించినా వారేమీ చెప్పలేదు. 15 నిముషాలపాటు డిగాలీతో చర్చించి వెళ్ళేప్పుడు కూడ ఏమీ ప్రకటనచేయ నిరాకరించారు.

తరువాత జనరల్ డిగాలీ విడిది నుండి నేడువెల్లడిన ప్రకటనలో డిగాలీ రేపే అల్జీరియాకు ప్రయాణమౌతున్నాడని స్పష్టపరుపబడింది. అల్జీర్స్ నుండి నేడువచ్చిన ముగ్గురు సైనికాధికారులూ రేపు డిగాలీతో తిరిగి అల్జీర్స్ వెళ్తారని భావించబడుతున్నది.

నిన్న సర్వాధికారాలూ పొంది ఫ్రెంచి ప్రధానిత్వాన్ని స్వీకరించిన డిగాలీ నేడు అప్పుడే అల్జీరియా సమస్య, ఫ్రెంచి ఆర్థికసాంఘిక పరిస్థితులను గురించి శ్రద్ధచూపించాడు.

నేడు జనరల్ డిగాలీని అల్జీర్స్ ప్రజారక్షణ సంఘంలోని సివిలియన్ సభ్యుడు లియాన్ డెల్బెక్కే కలిశాడు. ఆతడు నేడే చర్చల నిమిత్తం అల్జీర్స్ వెళ్ళాడు.

ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ యీవేళ జి.ఎం.టి. 1415 లకు సమావేశాన్ని ముగించి నిర్ణయించబడ్డంగా వాయిదావేసింది. నేటి సమావేశం 15 నిముషాలే సాగింది. స్పీకర్ పీట్రోకర్ ఒక ప్రకటనచేస్తూ సర్వాధికారాల బిల్లును సెనేటుకూడా ఆమోదించింది కనుక అది చట్టమైనట్లు సభలో తెలిపారు. (యు.పి.ఐ.)

గుర్గాం ఉపఎన్నికలో స్వతంత్రుని విజయం

న్యూఢిల్లీ, జూన్ 3

మౌలానాఆజాద్ అస్తమయంవలన ఏర్పడిన ఖాళీని పూరించడానికి గుర్గాం నియోజకవర్గంనుండి లోకసభకుజరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి పండిట్ మౌళిచంద్రశర్మను స్వతంత్ర అభ్యర్థి ప్రకాశ్ వీరశాస్త్రి 37,963 ఓట్ల మెజార్టీతో ఓడించారు.

మూడో అభ్యర్థి మంగళదేవ్ (స్వ) కు డిపాజిట్టు పోయింది.

ప్రకాశ్ వీరశాస్త్రిని జనసంఘం, ఆర్యసమాజం తదితర హిందీ అనుకూలసంస్థలు బలపర్చినవి. మౌళిచంద్ర శర్మ జనసంఘ మాజీ అధ్యక్షుడు. ఆయన సంవత్సరంక్రితం కాంగ్రెసులో చేరారు.

గత ఏప్రిల్‌లో మాధవ (యు పి) నియోజకవర్గంనుండి జరిగిన ఉపఎన్నికలో పి ఎస్.పి. అభ్యర్థి చేతిలోనూ, మేలో దేవీకుళం ఉపఎన్నికలోకమ్యూనిస్టు అభ్యర్థిచేతిలోనూ కాంగ్రెసుఓడిపోయింది.

ఎప్పుడూ కాంగ్రెసు అభ్యర్థినే ఎన్నుకొంటూ వచ్చిన గుర్గాం నియోజకవర్గం గత ఎన్నికలలో 95 వేల మెజార్టీతో ఆజాద్‌ను గెలిపించినది.

ప్రకాశ్ వీర్‌శాస్త్రి 94517 ఓట్లు, మౌళిచంద్ర శర్మకు 56554 ఓట్లు, మంగళదేవ్‌కు 3272 ఓట్లు వచ్చినవి. ఈ నియోజకవర్గంలోని మొత్తంఓటర్లు 449862లో 154349 ఓట్లుపోలైనవి, 5896 ఓట్లు చెల్లలేదు.

గుర్గాం నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోవడం హైకమాండుకు చాల అందోళన కలిగించినట్లు తెలుస్తున్నది. నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ భారత ప్రధాని నెహ్రూను కలిసినప్పుడు యీ నియోజకవర్గం ఉపఎన్నిక ఫలితంమీదకూడా చర్చించడం జరిగిందట.

గుర్గాంలో కాంగ్రెసుతో మరే పార్టీ పోటీచేయలేదు. ఇద్దరు స్వతంత్రులు పోటీచేసినపరిస్థితిలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోవడం కాంగ్రెసు బేధర్వా ప్రవర్తనవల్ల నేనని అభిజ్ఞులు భావిస్తున్నారు. పంజాబ్ కాంగ్రెసు వ్యవహారాల ఆకర్షణలో పడిపోయి ఎవ్వరూ యీ నియోజకవర్గంపట్ల శ్రద్ధచూపనేలేదు. వరైన ప్రచారం జరుగలేదు. కైరాన్‌కు అనుకూలంగా ప్రతికూలంగా ప్రచారం చేయడంలోనే ఎం.ఎల్.ఏలు, ఎం.పిల సమయం గడిచిపోతూవచ్చింది. చిట్టచివరి రోజుల్లో కాంగ్రెసు అభ్యర్థి పరిస్థితిని గమనించి అప్పుడు కొందరు ప్రచారానికి పూనుకున్నారు. కైరాన్ కూడా పర్యటించాడు. శ్రీ మౌళిచంద్ర శర్మను కాంగ్రెసు అభ్యర్థిగా నిలుపడంకూడా చాలమందికి ఇష్టంలేదట. పంజాబ్ పి.సి.సి. శ్రీ శర్మ పేరుతో పాటు యీ మధ్యవరకు విదేశవ్యవహారాలశాఖ డిప్యూటీ కార్యదర్శిగా ఉన్న యూనస్ ఖాన్‌ను సిఫార్సుచేసింది. కాని హైకమాండు శ్రీ శర్మను అభ్యర్థిగా నిలిపింది.

ట్యునీషియా, మొరాకోలతో సంబంధాలు

పెంపొందించాలనే వాంఛను వ్యక్తపరుస్తూ ఆదేశాధిపతులకు డిగాలీ సందేశాలు

ప్యారిస్, జూన్ 3

ట్యునీషియా, మొరాకోలతో సంబంధాల్ని పెంపొందించుకోవాలని ఫ్రాన్సు ఆశపడుతున్నదని కొత్త ప్రధాని డిగాలీ ట్యునీషియా, మొరాకో ప్రభుత్వాలకు పంపిన సందేశాలలో పేర్కొన్నారు.

ట్యునీషియా అధ్యక్షుడు హబీబ్ బర్గీబాకు పంపిన సందేశంలో ఉభయ దేశాల మధ్య ఉన్న చిక్కుల్ని తొలగించి భవిష్యత్తులో మంచి సంబంధాలను నెలకొల్పడానికి తాను ఆశపడుతున్నట్లు డిగాలీ పేర్కొన్నాడు.

ప్రస్తుత పరిస్థితిని మరింత విషమింపజేసేదానిని ఉభయ ప్రభుత్వాలూ చేయరాదని డిగాలీ పేర్కొన్నారు.

మొరాకోరాజు మహ్మద్‌కుకూడ అదేవిధమైన సందేశాన్ని పంపుతూ ఉభయదేశాల మైత్రినీ పరిపోషించి, అభివృద్ధి పరచాలనే వాంఛను వ్యక్తం చేశారు.

ఎగువసభ పోటీనుండి విరమణకు ఆదేశాలు

హైద్రాబాద్, జూన్ 3

స్థానికసంస్థలనియోజకవర్గాలనుండి ఎగువసభకు పోటీచేస్తున్న యీ దిగువ కాంగ్రెసు అభ్యర్థులను పోటీ నుండి విరమించుకోవలసిందిగాఆదేశించారు.

సర్కార్లు: కె. నరసింహారావు, సి. హెచ్. రామకోటయ్య, రాయలసీమ: జి. రామమూర్తి.

(ఎ. ఎన్.ఎస్)

సి, బాద్‌లో ఈఏటి నిర్మాణ పనులు

బిల్డింగ్ కమిటీ ఆమోదం

సికింద్రాబాద్, జూన్ 3

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బిల్డింగు కమిటీ శ్రీ ఎస్.ఎస్. గుప్త అధ్యక్షతలో సమావేశమై 1958-59 సంవత్సరంలో చేపట్టడానికి అనేకక పనుల్ని మంజూరిచేసింది.

గత సమావేశములో ఆమోదించబడిన బిల్డింగు ఉపనియమాలను కమిటీ ధ్రువపరిచింది.

భోలక్‌పూర్‌వద్ద కృష్ణనగర్ కాలనికి కలపపావువద్ద ఎలక్ట్రిక్ విధిస్తంభాలను ఏర్పాటుచేసి నీటి సరఫరా లైనువేయడానికి కమిటీ మంజూరిచేసింది. ఈపనికి రు. 8000 ఖర్చవుతుందని అంచనా వేయబడింది.

హిల్‌స్ట్రీట్, ఇమాంబాడి, రంగరేజ్ బజారులో 6 అండర్ గ్రౌండ్ తూములు ఏర్పాటుచేయాలని కూడ కమిటీ నిర్ణయించినది. ఈపనికి రు. 4,675, ఖర్చవుతుందని అంచనా వేయబడింది.

రామగోపాలపేట నియోజకవర్గంలో పబ్లిక్ నల్లాల్ని నెలకొల్పడానికి యిప్పుడున్న నల్లాలకు ప్లాట్‌ఫారాల నిర్మాణానికి కొన్ని ప్రతిపాదనల్ని కమిటీ చేసింది.

మారుతీ వీధిలోని రోడ్డు నిర్మాణ ప్రతిపాదన కూడ ఆమోదించబడింది.

ముస్లిం పార్టీ నిరశనవ్రత ఉద్దేశ్యం

మహబూబునగరం, జూన్ 3

స్థానిక మున్సిపాల్టీ కార్యాలయములో ప్రస్తుతము కొన్నిమాసముల నుండి అనుసరింపబడుచున్న పక్షపాత దృక్పథము లంచగొండితనము చూచి సహించలేక మున్సిపాల్టీ సభ్యులగు యం. కిష్టయ్య, పి.రాధాకిషన్ (బి. కాం) అనువారు రాబోవు జూన్ నెల 5 వ తేదీ నుండి మున్సిపాల్టీ కార్యాలయము ముందు నిరశనవ్రతం ప్రారంభిస్తూ ఉన్నట్లు వారిపేర్లతో ఇక్కడ కరపత్రములు పంచబడినవి. ఈసభ్యులుమున్సిపాల్టీ పరిస్థితినిగూర్చి కలెక్టర్ గారికి తెలపగా వారు డిప్టి కలెక్టర్ గారికి విచారణగావించ వలసినదని ఆర్డరుపంపినారని ఈ విషయములో డిప్టీకలెక్టర్ గారు ఏమీచేయక పోవుటచే ఈసభ్యులు నిరశన వ్రతము ప్రారంభిస్తూఉన్నట్లు కరపత్రములో నున్నది. (స్వ.వి)

ఎగువసభకు శాసన సభనుండి ఎన్నికలు

తేదీల వివరాల ప్రకటన

హైదరాబాద్, జూన్ 3

జులై 1వతేదీనుండి ఏర్పడే ఆంధ్రప్రదేశ్ ఎగువ శాసనసభకు రాష్ట్ర శాసన సభ్యులు ఎన్నుకోవలసి ఉన్న 31 స్థానాలకు సంబంధించిన ఎన్నికల తేదీ వివరాలు నేడు ప్రకటింపబడ్డాయి.

నామినేషన్లు దాఖలు చేయడానికి ఆఖరుతేదీ జూన్ 12, పరిశీలన జూన్ 14, ఉపసంహరణలకు గడువు జూన్ 17, పోటీఉంటే ఎన్నికలు జరిగేతేదీ జూన్ 26.

పరకాలలో కొట్లాట

ఇరు పక్షాలనుండి 22 మంది అరెస్టు

వరంగల్, జూన్ 3

పరకాలలో మే 31 వ తేదీన కమ్యూనిస్టు పార్టీ తీసిన ఊరేగింపు సందర్భంగా తెలగ కులస్తులతో కొట్లాట సంభవించి యిరుపక్షాలనుండి 22 మంది అరెస్టు చేయబడ్డారు.

పరకాల తాలూకా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడైన మే 31 వ తేదీ ఊరేగింపు జరిగింది అందులో స్థానికమున్సిపల్ కమిటీకి వ్యతిరేకంగా దాన్ని రద్దుచేయాలని కోరుతూ నినాదాలు చేయబడ్డాయి. ఈ ఊరేగింపు తెలగవారున్న ప్రాంతానికి వచ్చినప్పుడు ఊరేగింపులో ఉన్నవారెవరో ఇద్దరు తెలగవారిని గాయపరచడం జరిగింది. దానిపై తెలగవారంతా కూడి ఊరేగింపుపై రాళ్ళు రువ్వగా ముగ్గురు గాయపడ్డారు. పోలీసులు ఆ స్థలానికి వచ్చి ఊరేగింపును చెదరగొట్టి పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు.

పరకాల అంతటా పోలీసు గస్తీ జరపబడ్డాయి. పోలీసులు ప్రకటించబడ్డాయి. పోలీసులు ప్రకటించబడ్డారు. పోలీసులు ఇరుపక్షాలవారిని అదుపులోకి తేవడానికై నిన్న పోలీసులు ఏడుసార్లు బాష్పవాయువు ప్రయోగించాల్సి వచ్చింది.

గాయపడిన 49 మందిలో 5 గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

గతరాత్రి హైదరాబాద్ నుండి నాలుగు పోలీసు దళాలు నాగార్జునసాగర్ ప్రాంతానికి పంపబడినాయి. నేడు కూడా ఈ డాం ప్రాంతములో దౌర్జన్య సంఘటనలు చెదురువాటుగా జరిగాయనే వార్త చేరింది.

(ఎ.ఎన్.ఎస్)

నాగార్జున సాగర్ డాంవద్ద కార్మికుల మధ్య కొట్లాట

49 మందికి గాయాలు; పోలీసులచే ఏడుసార్లు బాష్పవాయు ప్రయోగం

హైద్రాబాద్, జూన్ 3

నిన్న ఉదయం నాగార్జునసాగర్ డాం ప్రాంతంలో కార్మికులమధ్య జరిగిన కొట్లాటలో 38 మంది విశాఖపట్నం కార్మికులు, 11 మంది కోయంబత్తూరు కార్మికులు గాయపడినారు. ఈ కొట్లాటలో విశాఖపట్నం కార్మికులు వెయ్యిమంది, కోయంబత్తూరు కార్మికులు 250 మంది పాల్గొన్నారు.

వెంటనే పోలీసులువచ్చి వారిని చెదరగొట్ట ప్రయత్నించారు గాని లాభం లేకపోయింది. చివరకుబాష్పవాయు ప్రయోగం జరిగింది. యిరుపక్షాలవారిని అదుపులోకి తేవడానికై నిన్న పోలీసులు ఏడుసార్లు బాష్పవాయువు ప్రయోగించాల్సి వచ్చింది.

గాయపడిన 49 మందిలో 5 గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

గతరాత్రి హైదరాబాద్ నుండి నాలుగు పోలీసు దళాలు నాగార్జునసాగర్ ప్రాంతానికి పంపబడినాయి. నేడు కూడా ఈ డాం ప్రాంతములో దౌర్జన్య సంఘటనలు చెదురువాటుగా జరిగాయనే వార్త చేరింది.

(ఎ.ఎన్.ఎస్)

నాల్గు టి. సి. సి. ల ఎన్నికలు

హైద్రాబాద్, జూన్ 3

నల్గొండ, రామన్నపేట, దేవరకొండ, నిజామాబాద్ తాలూకాల కాంగ్రెసు కమిటీల ఎన్నికలు జరిగాయి. ఈదిగువ ఫలితాలు వెల్లడింపబడ్డాయి:

నల్గొండ టి. సి. సి: అధ్యక్షుడు సి. గోపాలరెడ్డి, ఉపాధ్యక్షుడు-సి. యాదగిరిరెడ్డి, కార్యదర్శి-ఎస్. శ్రీశైలం, సభ్యులు-మహ్మద్ సులేమాన్, జి. జానయ్య, లక్ష్మీనరసింహారావు; రామన్నపేట టి. సి. సి: అధ్యక్షుడు-కె. వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు-జి. అనంతరెడ్డి, సభ్యులు-డి. నరసింహారెడ్డి, కె. బాలరెడ్డి, ఎస్. కోటిపిచ్చయ్య, ఆర్. మార్కండేయులు; దేవరకొండ టి. సి. సి: అధ్యక్షుడు-జి. గోపాలరెడ్డి, ఉపాధ్యక్షుడు-టి. సుధాకరరెడ్డి, సభ్యులు-కె. శంకరయ్య, ఎ. యాదగిరిరావు, పి. శ్రీధరరావు, షెడ్యుల్ ఖాదర్; నిజామాబాద్, టి. సి. సి: అధ్యక్షుడు-నరసింహారావు, ఉపాధ్యక్షుడు-అప్పారావు, కార్యదర్శి- రామకోటేశ్వరరావు, సభ్యులు: డా॥ జియాబీ (సం. కార్యా), రాజలింగం (కోశాధికారి,)

కాంగ్రెసునుపటిష్ఠంచేయుటలో అందరి సహకారం అవసరం

పి. సి. సి. కొత్తకార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ అధ్యక్షుడు శ్రీరంగారెడ్డి విజ్ఞప్తి

హైద్రాబాద్, జూన్ 3

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న పి. సి. సి. కొత్త కార్యవర్గం సమావేశంలో ప్రసంగిస్తూ గ్రూపు విద్వేషాలులేని ఐక్య సంస్థగా కాంగ్రెసును పటిష్ఠం చేయడానికిగాను ప్రతి ఒక్కరూ తనతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ రంగారెడ్డి తాను ఏకగ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నికయినప్పటి పరిస్థితుల్ని వివరించి కాంగ్రెసులోని అన్ని అభిప్రాయాలుగల వారికీ కార్యవర్గంలో ప్రాతినిధ్యం కల్గించగోరి అధిష్ఠాన వర్గంతో సంప్రతించి సభ్యుల్ని నిర్ణయించినట్లు వెల్లడించారు.

కాంగ్రెసు నియమావళిలో మార్పులు తెచ్చి మండలి సంఘాల్ని ఏర్పాటుచేసినా జిల్లా స్థాయికి దిగువన కాంగ్రెసు సమర్థవంతంగా పని చేయకపోవడానికి ఆయన విచారం వెలిబుచ్చారు.

కాంగ్రెసు తన చరిత్రాత్మకమైన పాత్రను నిర్వహించాలంటే సంస్థలోని వారికి కొంత సంస్థాగత విజ్ఞానాన్ని గరపి, క్రింది స్థాయిలలో కార్యాచరణ సంఘాలను నెలకొల్పడం అవసరమని ఆయనన్నారు.

ప్రతియూనిట్‌లో యెక్కువమంది ప్రాథమిక సభ్యుల్ని చేర్చుకోవడం ద్వారా మండలి సంఘాల్ని బలపర్చాలని ఆయనన్నారు. మండలికాంగ్రెసు కమిటీలు సమర్థవంతంగా పనిచేయడానికి ఆగస్టు 15 లోగానే తగు చర్యలు గైకొనవలసిందిగా ఆయన కార్యవర్గ సభ్యులనూ, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులనూ కోరారు.

ప్రజల ఇబ్బందులు, ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిని పరిష్కరించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక సిబ్బందిని యేర్పాటు చేయడం అవసరమని కూడా శ్రీ రంగారెడ్డి అన్నారు.

జిల్లా స్థాయిలో గోష్ఠులు, శిక్షణ శిబిరాలు నెలకొల్పవలసిన అవశ్యకతను ఆయన వివరించారు.

స్థానిక సంస్థల నియోజకవర్గాల ఎన్నికల ప్రచారాన్ని ప్రస్తావించి కాంగ్రెసు అభ్యర్థులలో సహకార భావం ఉంటే 100 శాతి విజయం తథ్యమని ఆయనన్నారు. అధికారకాంగ్రెసు అభ్యర్థులకు పరోక్షంగానైనా వ్యతిరేక ప్రచారంచేసిన కాంగ్రెసు వారులపై తీవ్రచర్యగైకొనబడునని ఆయనన్నారు.

శ్రీమతి అక్కినేపల్లి యమునాబాయి

హైద్రాబాదు, జూన్ 3

శ్రీమతి అక్కినేపల్లి యమునాబాయి (శ్రీఅక్కినేపల్లి జానకి రామారావుగారి కోడలు) ఉస్మానియా విశ్వవిద్యాలయంనుండి ఎం.ఎ.లో సోషియాలాజి తీసికొని ద్వితీయ శ్రేణిలో (ప్రథమ శ్రేణిలేదు) అత్యధికమార్కులు తీసికొని ఉత్తీర్ణులైనారు.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి జూన్‌కు తేదీన బయలుదేరి వెళ్ళి అనంతపురం జిల్లాలో పర్యటిస్తారు.

ఉచిత కలరా ఇంజక్షన్లు

హైద్రాబాద్, జూన్ 3

అఫ్జల్‌గంజిలోని మెసర్స్ కనోడియాస్ కెమిస్టులు తమ షోరూంలో జూన్ 4, 5, తేదీలలో సాయింత్రం 4 నుండి 6 గంటల మధ్య ఉచితంగా కలరా ఇనాక్యులేషన్లు యివ్వడానికి నిర్ణయించుకొన్నారు.

విద్యా, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు జూన్ 6 వ తేదీన రాత్రి రైలులో బయలుదేరి కర్నూలు, అనంతపురం, పెన్నహోబిలం ప్రాంతాల పర్యటనకు వెళ్తారు. అక్కడ నుండి మద్రాసు సందర్శించి తిరిగి జూన్ 18 వ తేదీ ఉదయం విమానంలో హైద్రాబాదుకు వస్తారు.

రాష్ట్రంలో వ్యాపార, వాణిజ్య పారిశ్రామిక సంస్థల లీనీకరణ

జూలైలో ఒకే సంస్థగా రూపొందించబడవచ్చునని శ్రీ ఎం. జి. లక్ష్మీనర్సు వెల్లడి

హైద్రాబాద్, జూన్ 3

హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలలోగల 60 సంఘాలతోసహా రాష్ట్రంలోనిఅన్నివ్యాపార, వాణిజ్య పారిశ్రామిక సంస్థలుఒకటిగా ఐక్యమై వచ్చేజూలైలో విలీనమై బలమైన ఫెడరేషన్ ఏర్పడగలదని హైద్రాబాద్ వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ ఎం. జి. లక్ష్మీనర్సు వెల్లడించారు.

తాను మండలి అధ్యక్షుడుగా ఎన్నికైన నాటినుండీ ఈ సంస్థల లీనీకరణకు సాధ్యమైనంతగా ప్రయత్నిస్తున్నానని ఆయనన్నారు. ఈ సందర్భములో ఆయన రాష్ట్రంలోని ప్రముఖ వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు, సంస్థల ప్రతినిధుల్ని కలసి మాట్లాడగా వారంతా లీనీకరణకు సుముఖత్వం తెలిబుచ్చారట.

ఈ లీనీకరణ పథకం అమలుకుగాను మండలి నియమావళిని సవరించేందుకు ఒక ఉపసంఘం ఏర్పాటు చేయబడిందని ఆయనన్నారు. ప్రభుత్వపన్నుల విధానం మున్నగు అంశాల్ని పరిశీలించడానికి మరికొన్ని ఉపసంఘాలు నియమించబడినవి.

జూలైనెలలో అన్ని వ్యాపార మరియు పారిశ్రామిక సంస్థల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేయబడుతుందనీ "ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల ఫెడరేషన్" స్థాపనకు అప్పుడు తగుచర్యలు గైకొనబడుతాయని ఆయనన్నారు. ఈ కృషికి రాష్ట్రప్రభుత్వం దోహదం చేయాలని ఆయనన్నారు.

[ఎ-ఎన్-ఎస్]

ఆత్మకూరునుండి కాంగ్రెసు అభ్యర్థిగా షేక్ గాలిబ్ పోటీ

రాజ్యసభకు శ్రీ గోప

సాగర గర్భంలో అగ్ని పర్వతం

మాస్కో, జూన్ 3

దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో పశ్చిమ దిశను నవీన అగ్ని పర్వతపు క్రియలు కొనసాగుతున్నట్లు కనుగొనబడింది. దక్షిణ ధ్రువ ప్రాంతంలో "ఒట్" అనే ఒక తిమింగిలపు ఎలక్ట్రికు కాకలో తిరుగుతూ పసిఫిక్ మహాసముద్రం దక్షిణ ప్రాంతంలో పరిశోధనలను జరుపుతున్న ఒక దళం ఈ విషయాన్ని కనుగొన్నది.

పసిఫికు మహాసముద్రంలోని నైరృతి ప్రాంతం పర్వతాలతోకూడి ఉన్నదన్న విషయంకూడా పరిపరిశోధనలవల్ల తేలింది.

సోవియట్ దేశంలోని ఉత్తర కాకసస్‌కు చెందిన అబ్దుల్ మజెరోక్ అనునతని వయస్సు ఇప్పుడు 119సంవత్సరాలు, అయినా ఇప్పటికీ ఉత్సాహంతో పేటాడుతూ ఉంటాడు. మజెరోక్ చక్కని ఆరోగ్యాన్ని కలిగి ఉన్నాడు. ఇంతవరకు ఒకసారైనా వైద్యుని సహాయాన్ని పొందలేదు. (-టాస్)

ఆంధ్ర క్యారమ్సుఅసోసియేషను

గుంటూరు, జూన్ 3

1958-59 సంవత్సరానికి ఆంధ్ర క్యారమ్సు అసోసియేషన్‌వారు ఈ క్రింది కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ వి. భగవంతరావు, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి.

ఉపాధ్యక్షులు: శ్రీయుతులు టి. రత్నయ్య, కె. నాగభూషణరావు, ఎం. నాగేశ్వరరావు, ఎం. ఎల్. ఎ. (గుంటూరు) ఎం. వేంకటేశ్వరరావు (విజయవాడ), బి. నారాయణదొర (విజయనగరం).

గౌరవ జనరల్ కార్యదర్శి: శ్రీ ఎస్. వేణునాథరావు (గుంటూరు).

గౌరవ సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు జి లక్ష్మయ్య (బుచ్చిరెడ్డిపాలెం) పి. బాలకృష్ణ (నూజివీడు).

గౌరవ కోశాధికారి: శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయులు (గుంటూరు)

సభ్యసంస్థలు: 1. గుంటూరు రిక్రియేషను క్లబ్, 2. గాంధీ మెమోరియల్ క్లబ్, 3. స్పోర్టు టోర్నమెంటు 4 పొట్టి శ్రీరాములు మెమోరియల్ టోర్నమెంటు, 5. హిందూ కళాశాల, 6. ఎన్.జి.ఓ. క్లబ్, 7. రైల్వే ఇన్స్టిట్యూట్. (విజయవాడ), 8. చిలకలూరిపేట రిక్రియేషన్ క్లబ్, 9. శ్రీ ఆంజనేయక్లబ్ (ఏలూరు), 10. ఆఫీసర్సుక్లబ్ (బాపట్ల), 11. రైల్వే ఇన్స్టిట్యూట్, బిట్రగుంట, 12. రిక్రియేషన్ క్లబ్, నూజివీడు.



విళంబి సం॥ జ్యేష్ఠ బ॥ తదియ
తా. 9-8 మ్రా. పా. ం॥. 9-51
ఉ. వ. 7-44 మొ॥ 9-18 వరకు
(శాలివాహన శకము: 14-8-1880)
1958 జూన్ 4 బుధవారము.

"భూదానము"

"అనగా మన భావ పరంపరల ననుసరించి నవ్యరూపమే యేర్పడును. ఇతర పరిభాషలో ఈ సంగతినే చెప్పవలె. భూదానమునకు పునాది నైతికము, యోజనకము, మహత్త్వము సామాజికము అయి ఉన్నవి."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 జూన్ 4
బుధవారము

దక్షిణమండలము-ఆహార సమస్యలు

దక్షిణ మండల రాష్ట్రాల సమావేశము యీసారి ఉదకమండలమున జరిగినది. ఈ సమావేశములో ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల ముఖ్య మంత్రులు, ఇతర మంత్రులు, మొదలైనవారు పాల్గొనినారు. సమావేశమును శ్రీ గోవిందవల్లభ పంత్‌గారు ప్రారంభించుచు, దక్షిణ మండల సమస్యలను గూర్చి ప్రస్తావించియున్నారు. ఈ ప్రాంతమున అన్ని ప్రాంతాలవలె, ఆహార సమస్య అత్యంత ప్రధానమైనదనియు, యీ సమస్యా పరిష్కారానికి కృషి చేయవలసిన బాధ్యత మన ప్రప్రథమ కర్తవ్యమనియు తెలిపినారు. అన్ని అభివృద్ధి ప్రణాళికలకు ఆహార ఉత్పత్తి ప్రధాన ప్రాతిపదిక. మన అభివృద్ధి ప్రణాళికలు విజయవంతముగా అమలు జరుగవలెననినచో ఆహార ఉత్పత్తి తగినంతగా పెరుగవలసియున్నది. ఈ పెరుగుదలను మనము సాధించలేక పోయినచో, వివిధ అభివృద్ధి ప్రణాళికలవలన కలుగు ప్రయోజనము శూన్యము. ఈసందర్భమున శ్రీ గోవిందవల్లభ పంత్‌గారు, యీ రాష్ట్రాల నీటి పారుదల సమస్యలనుగూర్చి ప్రస్తావించి దక్షిణదేశ నదుల నీటి వలన, అత్యధిక లాభమును పొందవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటించినారు. ఆంధ్రప్రాంత నదుల నీటిని ఇతర రాష్ట్రాలకు, విశేషించి మద్రాస్ రాష్ట్రమునకు లభింపజేయవలసిన సమస్యను గూర్చి కూడ శ్రీ గోవిందవల్లభ పంత్ ప్రస్తావించియున్నారు. ఆంధ్ర ప్రాంత నదులవలన పూర్తిలాభము మొట్టమొదలు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు కలుగవలెను. ఆంధ్ర ప్రదేశ్ అవసరాలు తీరినతరువాత మిగిలిన జలాలను సముద్రములో వ్యర్థము చేయుట సమంజసము కాజాలదు. ఈ అదనపు జలాలను మద్రాసు రాష్ట్రము వినియోగించుకొనుటకు అవకాశము కలిగించవచ్చును. కాని మొట్టమొదలు యీ నదులవలన ఆంధ్ర ప్రదేశ్ అవసరాలు తీరుటకు తగిన యేర్పాటు గావించుట మిక్కిలి ముఖ్యము.

ఆంధ్ర ప్రాంతపు నదులను గూర్చి శ్రీ గోవిందవల్లభ పంత్‌గారు మిక్కిలి ప్రశంసించియున్నారు. కాని నదుల నీటి వలన ప్రస్తుతము రైతులకు పూర్తి ఉపయోగము కలుగుట లేదు. గోదావరి నది జలాలు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పూర్తిగా ఉపయోగపడునట్లు కట్టుదిట్టాలు గావించవలసియున్నది. ఈ సందర్భమున పోచంపాడు ప్రాజక్టును గూర్చి ప్రత్యేకముగా చెప్పవలసియున్నది. ఈ ప్రాజక్టును గూర్చి మేము యింతకు పూర్వము చాలసారులు ప్రస్తావించియున్నాము. ఈమధ్య పార్లమెంటులో నొకరు యీవిషయమై ఒక ప్రశ్న అడిగినట్లు మాకు జ్ఞాపకము ఉన్నది. ఈపోచంపాడు ప్రాజక్టు గోదావరి నదికి సంబంధించినది. ఆంధ్ర ప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతమునకు తగిన నీటిఆధారాలు ప్రస్తుతము లేవు. ఈ పోచంపాడు ప్రాజక్టు నిర్మాణము జరిగినచో, తెలంగాణ జిల్లాలలోని అత్యధిక భాగమునకు నీటి సరఫరా జరిగి, ఆహారోత్పత్తికి అత్యంత ఉపయుక్తము కాగలదు. ఈ ప్రాజక్టుకు ఖర్చు గూడ యెక్కువ కాదని సాంకేతిక నిపుణుల అభిప్రాయమై యున్నది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వము శ్రద్ధగా పరిశీలించి, పోచంపాడు ప్రాజక్టు తక్షణ నిర్మాణమును గూర్చి చర్యలు తీసుకొనగలరని ఆశించుచున్నాము. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము యీ ప్రాజక్టును గూర్చిన వివరాలు మొదలైనవి కేంద్రప్రభుత్వానికి అందజేసి యీ ప్రాజక్టు నిర్మాణము సాధ్యమైనంత త్వరగా ప్రారంభమగుటకు తగిన కృషి గావించగలదని ఆశించుచున్నాము.

అధిక ఆహారోత్పత్తిని గూర్చి ప్రస్తావించుచు, శ్రీ గోవిందవల్లభపంత్ ఎరువుల ఉపయోగమునుగూర్చికూడ నొక్కి చెప్పినారు. దక్షిణ దేశ ధాన్యాగారమైన ఆంధ్ర ప్రదేశ్‌కు ఒక ఎరువుల ఫ్యాక్టరీకూడ లేదు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయము జరిగినదను అసంతృప్తి వ్యాపించి యున్నది. ఈఅసంతృప్తిని కేంద్ర ప్రభుత్వం గమనించవలెనని మేము కోరుచున్నాము. ఇతర దేశాలతో పోల్చినప్పుడు మన దేశములో ఎకరానికి చాల తక్కువ పంట పండుచున్నది. ఈ పరిస్థితిని అభివృద్ధి చేయవలెననినచో ఎరువులను విరివిగా వాడుట మిక్కిలి అవసరము. ఎరువులు రైతులకు సకాలములో సరసమైన ధరలకు అందజేయు యేర్పాటు జరుగవలెను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యీ సత్యమును గమనించవలెను.

ఢిల్లీలో నేపాల్ రాజదంపతులు

కొత్త ఢిల్లీ, జూన్ 3

సోవియట్ రష్యాకు పదిరోజుల పర్యటనపై వెళ్ళుతూ నేపాల్ రాజదంపతులు నిన్న ఢిల్లీకి వచ్చారు. రెండు రోజులపాటు వీరు భారత రాజధానిలో ఉండి తర్వాత మాస్కో వెళ్లుతారు. ఇక్కడ ప్రధాని నెహ్రూను కలుస్తారు.

రాష్ట్రఎగువ సభకు పోలింగ్ తేది జూన్ 22

హైదరాబాద్, జూన్ 3

రాష్ట్ర ఎగువ సభకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు స్థానిక సంస్థల నియోజక వర్గాలన్నింటిలో అవసరమైనచో ఈ నెల 22 వ పోలింగ్ జరుగాలని జూన్ 30 లోగా ఎన్నికలు పూర్తి కావాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశించినది.

ఉస్మానియా బి.ఏ; బి.ఎస్సి. బి.కాం. పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూన్ 3

1958 మార్చి ఏప్రిల్ నెలల్లో జరిగిన బి. ఏ. పరీక్షలో ఉత్తీర్ణులయిన వారి క్రమసంఖ్య ఈక్రిందివ ఇవ్వబడినది.

బి. ఏ.

మొదటి తరగతి

వరుసవారీగా: 1819 59 2205 37 48 61 3314.

రెండవ తరగతి

1675 76 85 87 89 93
1703 15 24 52 55 56 72
75 81 84 85 94 96 97 98
1803 30 34 39 40 41 44
45 60 61 64 65 71 1931
57 62 64 72 75 76 80 92
96 98 2004 14 18 20 30
37 46 54 77 81 85 86 87
91 2131 36 44 47 48 49
70 72 74 77 78 88 91 94
2200 2 4 6 8 20 31 38 40
41 47 50 57 58 60 65 68
76 78 2300 87 2406 10
12 17 2529 68 75 98 2607
42 87 90 2758 91 92 2846
47 57 62 63 66 67 68 71
75 76 80 2922 50 51 66
91 3096 3142 43 50 58
78 95 3200 44 50 3311
38 59 66 93 3403 7.

మూడవ తరగతి

1673 74 77 78 79 80
82 83 84 94 96 1701 8
10 17 18 19 22 25 27 28
29 34 37 45 53 61 68 69
70 76 77 78 79 88 89 91
92 93 95 1800 6 7 8 10
12 16 17 18 37 42 48 49
63 68 69 78 81 86 93
1948 58 59 61 63 68 69
71 74 77 90 91 93 94
2002 9 19 25 31 36 40 41
42 44 47 55 57 59 61 68
69 75 82 83 84 88 89 90
2101 13 15 20 32 34 35
38 40 42 50 51 53 66 67
69 73 75 83 90 92 95 96
98 99 2201 19 23 25 26
35 36 64 69 71 75 77 81
85 93 2303 4 15 16 83 92
94 95 97 99 2407 8 9 11
13 14 15 16 23 27 36 38
43 45 46 50 54 57 58 59
73 74 79 82 84 91 92 94
96 99 2501 3 4 6 9 10 14
15 18 28 34 38 40 41 42
43 47 50 51 53 54 56 57
60 62 63 64 65 69 71 76
78 79 81 87 88 89 90 94
95 97 99 2601 2 9 12 16
19 20 21 23 24 25 28 34
35 36 38 40 41 43 49
60 51 54 58 60 61
66 67 68 69 70 73 75 76
81 99 2701 8 49 59 60 61
62 85 87 88 90 93 94 2802
3 8 12 18 19 22 23 28 31
33 40 42 43 44 52 53 70
72 82 85 88 89 91 93 97
2900 5 7 8 10 11 12 15 24
25 28 30 31 32 34 36 38
39 40 45 46 48 49 53 54
59 62 63 69 72 74 81 85
87 88 93 94 98 3000 2 3
5 6 7 41 45 50 52 56 58
63 64 66 68 69 72 85 86
89 90 94 99 3102 8 21 36
40 44 45 60 69 74 75 77
80 86 90 91 3202 4 24 28
31 32 34 35 48 53 57 59
74 87 92 3306 8 10 30 35
36 42 45 46 48 49 68 89
3406 9 14 19 29 3518 20
23 26 35 38 62

మేథమేటిక్సు (మెయిన్) విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

బి. ఎస్. సి.

మార్చి - ఏప్రిల్ లో జరిగిన బి. ఎస్. సి. పరీక్షలో ఈ క్రింది నంబర్లు గలవారు కృతార్థులైనారు.

ప్రథమ శ్రేణి

వరుస వారీగా: 7 13 50 57
152 172 190 370 384 385
397 401 443 643 657 680
693 698 710 751 797 819
855

ద్వితీయ శ్రేణి

5 6 10 12 14 16 22 31
34 46 48 53 58 62 69 96
105 7 11 20 22 25 53 54
56 77 86 206 8
28 29 34 35 43
48 64 66 67 71 73 76 79
84 86 87 88 94 303 7 11
12 14 16 18 24 28 32 52
53 54 59 60 62 63 64 66
74 75 76 79 81 83 86 88
89 90 99 400 2 3 7 9 10
13 16 17 20 21 23 24 29
30 31 32 33 34 35 36 37
39 40 41 44 53 54 55 57
58 59 60 61 62 58 1608 10
11 13 14 15 16 17 21 28
49 59 61 62 64 69 75 87
96 97 99 701 5 7 8 35
38 43 46 47 49 50 52 54
60 63 64 65 68 69 70 73
74 81 82 84 86 87 88 89
99 802 4 7 8 21 24 27
37 41 47 66 75 77 84 88
93 94.

తృతీయ శ్రేణి

20 32 36 38 42 45 55
59 60 66 68 71 94 106 9
17 23 27 32 47 60 62 75
76 78 80 83 84 91 93 94
211 19 30 37 38 47 54 68
70 72 80 81 82 85 90 92
93 96 98 301 8 13 17 22
23 31 34 35 44 50 51 55
57 65 72 73 80 82 87 91
96 404 6 11 12 18 26 27
45 46 47 596 97 99 600
18 19 23 27 33 34 40 66
72 78 81 84 85 88 89 94
709 39 41 42 56 57 58 59
62 66 72 77 93 801 6 9
10 11 17 18 20 30 43 56
61 70 73 91 99 900 2 3
7 8 11 15 16 17 18

మేథమెటిక్స్ మెయిన్‌గాగల విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

బి. కాం

ద్వితీయ శ్రేణి

988 1020 1044 1046
1139 1235 1237 1247
1254 1256 1257 1259
1273 1287 1374 1461
1468 1572 1575

తృతీయ శ్రేణి

950 962 963 968 982
984 992 995 997 998 1002
3 10 11 12 14 18 19 21 26
33 36 41 42 43 47 52 58
59 60 83 98 99 1100 10
12 15 17 23 26 27 29 38
48 50 52 55 74 96 1208
9 13 19 24 26 33 36 40 48
49 62 63 67 69 79 1316
21 22 23 28 29 35 37 45
51 57 62 67 84 86 96
1421 36 38 47 55 58 59
63 67 72 87 94 97 1500
3 4 6 8 9 11 12 14 15 16
17 19 33 34 35 36 39 56
57 63 80 82 83 84.

(స్థలా భావంవలన విడిగా పార్టులలో కృతార్థులైన వారి వివరాలు యివ్వలేదు)

ద్వితీయ భాషా

బి. ఏ; బి. ఎస్; సి. బి. కాం తరగతుల మూడు, నాల్గో సంవత్సరాల విద్యార్థుల ద్వితీయ భాషా పరీక్షా ఫలితాలు ఈ దిగువ యివ్వబడినవి:

అరబిక్

3651 మరియు 52

పర్షియన్

3653 మరియు 54.

సంస్కృతం

3655 56 57 59 62 63 64
65 మరియు 66

హిందీ

3669 71 72 73 74 75 76
77 78 80 81 82 83 84 85
87 88 90 92 93 94 95 96
97 98 99 3701 3 4 5 9 12
13 15 16 17 18 19 20 21
22 23 24 25 26 27 30 31
32 34 35 36 37 38 39 40
41 42 44 45 46 47 48 49
50 51 52 53 54 55 56 57
58 59 60 61 62 63 64 65
66 67 68 69 70 71 72 73
74 75 76 77 79 80 81 82
83 84 85 86 87 88 89 90
91 92 93 94 95 96 97 98
99 3800 1 2 3 4 5 6 7 8 9
10 11 12 13 14 16 17 19
20 21 22 24 25 27 29 30
32 35 37 38 40 42 44 50
51 52 54 55 58 60 61 67
68 69 70 71 72 73 75 76
78 79 81 82 83 85 86 87
88 89 90 91 92 93 94 95
96 97 98 99 3902 3 4 5 6
7 8 9 10 11 13 14 15 16
17 18 మరియు 4793.

కన్నడం

3921 22 23 24 25 26 27
28 31 33 34 37 39 41 42
45 46 47 48 మరియు 49.

మరాఠీ

3951 52 53 54 55 56 57
58 59 60 61 62 63 64 65
66 67 69 70 71 72 73 74
75 77 79 80 81 82 84 85
86 87 88 90 91 92 93 94
98 99 4000 1 2 4 మరియు 5.

తమిళం

4008 9 10 11 12 13 15
17 18 19 20 21 22 23 24
25 26 28 29 30 31 32 33
35 36 37 38 39 41 42 43
45 46 48 మరియు 49.

తెలుగు

4051 53 54 55 56 57
59 60 61 63 65 66 67 68
69 70 71 72 73 74 75 76
77 78 79 80 81 82 85 86
87 89 90 91 92 93 94 95
97 99 4101 2 3 5 6 7 8
9 10 11 12 13 14 15 17 18
19 22 24 25 27 29 30 31
32 33 34 35 36 37 38 39 40
41 42 44 45 46 48 49 51
52 53 55 56 57 58 60 61
62 63 64 65 66 67 68 69
70 71 72 73 76 78 79 80
82 83 84 87 88 89 90 93
94 95 97 98 99 4200 1 2
3 4 6 7 8 9 10 12 13 14
15 16 17 18 19 22 23 25
26 27 28 30 31 32 34 36
37 38 40 41 43 44 45 46
47 48 49 50 52 53 56 57
58 59 60 61 62 64 65 66
67 68 70 71 72 73 74 76
77 78 79 80 81 82 83 84
85 86 88 89 90 91 94 95
96 97 98 99 4300 1 2 3
4 5 7 8 9 10 12 13 14 15
16 17 18 20 21 22 23 24
25 26 27 28 29 30 31
32 33 34 35 36 37 38 39
40 41 43 44 45 46 47 48
49 50 51 52 53 54 55 56
57 58 59 60 61 62 63 65
67 68 70 71 72 73 74 75
76 77 78 79 81 82 83 84
85 87 88 89 91 92 93 94
4700 1 2 3 4 5 6 8 9 13
14 15 16 17 18 20 22 23
24 25 26 27 28 29 30 31
32 34 35 36 37 39 40
41 42 43 45 48 50 52 54
55 56 57 58 59 60 61 62
63 64 65 66 67 68 69 70
71 72 74 75 76 77 78 79
80 81 82 83 84 85 86 87
88 89 90 91 92 94 95 96
97 మరియు 98

ఉర్దూ

4609 11 12 13 14 15 16
17 18 19 20 21 24 25
26 27 28 29 30 31 32 33
34 35 36 37 38 39 40 41
42 43 44 45 46 47 48 49
51 52 53 54 55 56 57 58
59 60 61 62 63 64 65 66
67 68 69 70 71 72 73 74
75 76 77 78 79 80 81 82
83 84 85 86 87 88 89 90
91 93 94 95 96 97 98 99
4700 1 2 3 4 5 6 8 9 13
14 15 16 17 18 20 22 23
24 25 26 27 28 29 30 31
32 34 35 36 37 39 40
41 42 43 45 48 50 52 54
55 56 57 58 59 60 61 62
63 64 65 66 67 68 69 70
71 72 74 75 76 77 78 79
80 81 82 83 84 85 86 87
88 89 90 91 92 94 95 96
97 మరియు 98

వ్యవసాయ మంత్రి శ్రీ పద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడులోపలు దేవివెళ్ళి కర్నూలు, అనంతపురం, ఉరవకొండ, కదిరి, హిందూపురం, పలమనేరు, చిత్తూరులలో పర్యటించి మద్రాసు తిరుగుతారు.

ప్రభుత్వం, పార్టీ మధ్యసామ్రస్యం

వివిధ అంశాలచర్చకు ఉపసంఘ నిర్మాణానికి ఎ. పి. సి. సి. కార్యవర్గ నిర్ణయం

హైదరాబాద్, జూన్ 3

సమాజాభివృద్ధి, వ్యవసాయం, చిన్న మొత్తాల పొదుపు, సహకార ఉద్యమంలాంటి అంశాలపై రాష్ట్ర మంత్రిమండలితో అడపాదడపా సంప్రదింపులు జరుపుటకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఒక ఉపసంఘాన్ని ఏర్పరచగలదు.

ఇట్టి సంప్రదింపుల ద్వారా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం కాంగ్రెసు సంస్థ మరియు ప్రభుత్వం మధ్యనున్ని హితత్వాన్ని సాధింపఉంకిస్తున్నది. గత రాత్రి పి. సి. సి. కార్యవర్గం సమావేశమైనప్పుడు ప్రభుత్వం మరియు పార్టీమధ్య సంఘాతగా వ్యవహరించేందుకు అయిదుగురు సభ్యులతో ఈ ఉపసంఘ నియామకానికి అధ్యక్షునికి అధికారాన్ని చ్చినది.

ఎ. పి. సి. సి. కార్యవర్గపు ఈతొలి సమావేశంలో మాజీ మంత్రులు కాంగ్రెస్‌లోనిభిన్న వాదనాయకులకు డాక్టర్ చెన్నారెడ్డి, కె. చంద్రమౌళి, కె. ఓబులరెడ్డిగారలు పాల్గొనలేదు. చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని వ్యవసాయ ఉత్పత్తులను అభివృద్ధి చేసేందుకు సమాజాభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కువగా ప్రజా సహకారాన్ని సాధించేందుకువలెనరులతైన ఒక కనీస కార్యక్రమాన్ని సిద్ధంచేయవలసినదిగా మండల కమిటీలను ఈ కార్యవర్గం కోరినది.

చిన్న మొత్తాల సేకరణకు ప్రతి మండల కమిటీకి రు. వెయ్యి ప్రతి కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ.కు రు వెయ్యి పార్లమెంటు సభ్యునికి రు. 2 వేల చొప్పున కోటా నిర్ణయించబడినది. సమాజాభివృద్ధి ప్రాంతాలలో స్వల్ప ఇరిగేషన్ స్కీములతోసహా వ్యవసాయాభివృద్ధికిఎక్కువప్రాధాన్యమివ్వాలని నిర్ణయించబడినది.

ఆగస్టులోగా ప్రాథమిక యూనిట్కు కనీసం రు. 10 చొప్పున పార్టీనిధి తై విరాళాల వసూలు జేయాలనికోరినది. ఆంధ్రప్రదేశ్‌లో 16 వేల ప్రాథమిక యూనిట్లు ఉన్నాయి.

బ్లాక్ ప్రాంతాలలో పంచాయత్ సమితుల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించినందుకు పి. సి. సి. కార్యవర్గం సంతోషాన్ని వ్యక్తం చేసినది.

రాజ్యాంగ సవరణకు అధికారమిచ్చే బిల్లు

ఫ్రెంచి జాతీయ శాసనసభ ఆమోదం

ప్యారిస్, జూన్ 3

రిఫరెండం ద్వారా రాజ్యాంగ సవరణ తేవాలనే బిల్లును ప్రవేశపెట్టడానికి డిగాలీ ప్రభుత్వానికి అధికార మిచ్చేబిల్లుకు ఫ్రెంచిజాతీయ శాసనసభ ఆమోదించినది. ఈ ప్రతిపాదనకు అనుకూలంగా 350 ఓట్లు, ప్రతికూలంగా 169 ఓట్లు వచ్చినవి.

కమ్యూనిస్టులు 142 గురూ వ్యతిరేకంగా ఓటుచేశారు. సోషలిస్టులలో 46 గురు అనుకూలంగా, ముగ్గురు వ్యతిరేకంగా, 46గురు తటస్థంగా ఓటు చేశారు.

ఆదివారం నాడు డిగాలీ ప్రధానిత్వానికి వ్యతిరేకంగా ఓటుచేసిన మాజీ ప్రధాని మెండర్స్ ఫ్రాన్సునాయకత్వంలోగల రేడికల్ వర్గం అసలు ఓటుచేయలేదు. ఓటింగ్ అనంతరం కమ్యూనిస్టులు మినహా మిగిలిన అన్ని పక్షాలవారు డిగాలీని అభినందించారు.

ఓటింగ్‌కు ముందు డిగాలీ నాలుగు సార్లు మాట్లాడారు.

అల్జీరియాపట్ల ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాలిచ్చేబిల్లుకు అనుకూలంగా 337, వ్యతిరేకంగా 199ఓట్లు వచ్చినవి.

దేశంలో సువ్యవస్థను నెలకొల్పడానికి అరు నెలలపాటు విశేషాధికారాల నివ్వాలనేబిల్లుకు అనుకూలంగా 322, ప్రతికూలంగా 232ఓట్లువచ్చినవి. ప్రధానిగా డిగాలీని ఆమోదిస్తూ 329 మంది, వ్యతిరేకిస్తూ 224 గురు ఓటు చేయడం పాఠకులకు విదితమే.

తూర్పుఐరోపాదేశాలకు భారత వాణిజ్య ప్రతినిధి వర్గం

ఇండియా సరుకులకు మార్కెట్ల అన్వేషణకై

కొత్తఢిల్లీ, జూన్ 3

వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ నళిన్ చంద్ర నాయకత్వంలో ఒక వాణిజ్య ప్రతినిధివర్గం తూర్పుఐరోపా రాజ్యాల పర్యటనకు ప్రయాణమైనది. ఈ ప్రతినిధివర్గం ఆదేశాలలో భారతీయ సరుకులకుమార్కెట్ల అన్వేషింపగలదు.

భారతదేశంనుండి తేయాకు కాఫీ ఆనపనార పొగాకు కొబ్బరిపీచు ఉత్పత్తుల ఈదేశాలకు ఎగుమతి చేయుటకు ఉద్దేశింపబడుచున్నది.

1250 గడియారాల పట్టుబడి

పాలం విమానాశ్రయంలో ఒక విదేశీయునినుండి

న్యూఢిల్లీ, జూన్ 3

పాలమ్‌విమానాశ్రయంలోకస్టమ్స్ అధికారులు ఒక విదేశీయునినుండి 1250 గడియారములలాగుకొన్నారు. ఇవి అక్రమంగా తేబడిన సరుకు.

ఈ విదేశీయుడు కస్టమ్స్ అధికారులకు ఈ గడియారాల చూపలేదు.

ఎగువసభకు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

శాసనసభనుండి పోటీచేయడానికి 21 మంది సభ్యుల ఎంపిక నేడే

స్థానిక సంస్థలనుండి 27 స్థానాలకే కాంగ్రెస్ పోటీ

హైదరాబాద్, జూన్ 3

లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు రాష్ట్ర శాసన సభచే ఎన్నుకోబడడానికి 12 గురు అభ్యర్థుల్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కమిటి విశాఖ రేపటి సమావేశంలో నిర్ణయించవచ్చు. ఆతరువాత అఖిలభారత కేంద్ర పార్లమెంటరీబోర్డు ఆమోదానికి పంపబడుతుంది.

మొత్తం అసెంబ్లీ ఎన్నుకొనే 81 స్థానాలలో 10 స్థానాలకు ప్రతిపక్షాలు పోటీ చేస్తాయని తెలుస్తున్నది. జూన్ 12 వ తేదీలోగా నామినేషన్లను దాఖలు చేయాలి.

స్థానికసంస్థల నియోజకవర్గాల నుండి 27 గురి పోటీ

స్థానిక సంస్థల నియోజకవర్గాల నుండి కాంగ్రెసు 27 స్థానాలకుమాత్రమే పోటీచేయడానికి నిర్ణయించినది.

లోగడ 30 స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించిఉన్నది. అందువలన కేంద్ర సర్కార్లనుండి ఇద్దరు, రాయలసీమనుండి ఒకరిని ఉపసంహరించుకోడానికి కాంగ్రెసు నిర్ణయించినది.

మొత్తం స్థానిక సంస్థల నియోజకవర్గాలనుండి ఎగువ సభకు 81 మంది ఎన్నుకోబడుతారు.

4 వ మహత్తర వారం

కాశీనాథ్ ప్రొడక్షన్స్ వారి

శ్రీ రామాంజనేయ యుద్ధం

[తెలుగు]

తారాగణం: శ్రీరంజని, సంధ్య, హేమలత, రాజనాల, అమర్‌నాథ్, రఘురామయ్య, ముక్కామల, సూరిబాబు,

దర్శకత్వం:- ఆచార్య. సంగీతం జంధ్యాల.

సాగర్ & అలంకార్

హైదరాబాదు. సికింద్రాబాదు.

మరియు లక్ష్మీ- వరంగల్.

Trupix మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

అద్భుతమైన నృత్యములు, ఆహ్లాదకరమైన సంగీతముతో ఆనందపరచు అసమాన గాథ.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

వీరప్రతాప్

[తెలుగు]

తారాగణం: శివాజీగణేశన్- పద్మిని- కన్నాంబ- నంబియార్ - తంగవేలు- రాగిణి- హేలన్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు.

దీపక్ మహల్ & ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

తదుపరి మార్పు:- రాజరాజేశ్వరి వరంగల్.

• నవయుగ రిలీజ్.

(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రీ శక్తి ఫిలిమ్స్ వారి

హౌరాబ్రిడ్జి

తా॥ మధుబాల- అశోక్‌కుమార్ - మదన్‌పురి- సుందర్, కె. ఎన్. సింగ్. కృష్ణకాంత్- ఓంప్రకాశ్.

సంగీతం: ఓ. పి. నాయర్ నిర్మాతదర్శకులు శక్తి సామంత్.

రాయల్ & లిబర్టి

హైదరాబాద్ హైదరాబాద్.

Trupix జగత్ పిక్చర్స్ రిలీజ్.

శుక్రవారం (6-6-1958) గొప్ప విడుదల

అశోక్ పిక్చర్స్ వారి

"రాగిని"



తా॥ అశోక్‌కుమార్, కృష్ణకుమారి, పద్మిని, నాదిర్‌హుసేన్, సుందర్.

సంగీతము: ఓ. పి. నాయర్

ఒకే పర్యాయము;

జమ్‌ఖండీ మహల్ - హైద్రాబాద్. మినర్వా - సికింద్రాబాద్.

Trupix ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్.

రేడియో

హైద్రాబాద్

405.4 మీటర్లు (740 కిలోసై)

గురువారం, జూన్ 5

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 ఐ. తెల్లాయి: వీణ,7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రాంతీయ సుగమ్ సంగీత్ (భ), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రాగ్దరి (భ), 12-50 మ-వా, 1-00 మహిళా మండలి (మద్రాస్‌నుండి రిలే), 1-30 లయ విన్యాసము: నిలయవిద్వాంసులు, 1-50 తె-వా, 2-00 సుగమ సంగీతము (భ), 2-10 ఉ-వా,2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ, 7-00 తె-వా,7-15గ్రామసీమ గీతావళి (ఎ-భ), 7-30 ప్రకృతి దర్శనము, కవిప్రతిభ: రామరాయ భూషణ ప్రసంగము వి. కుటుంబరావు, 7-45 రాగం, తానం, పల్లవి చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై (మద్రాస్ నుండి రిలే), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతము (భ), 8-45 సుగమ్ సంగీత్ (భ), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఐ. తెల్లాయి: వీణ, 10-00 ఎస్. ఎస్. బాలముకుంద్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని (ఎ-భ), 7-00తె-వా; 7-15విష్ణు భొట్ల లక్ష్మీవరనమ్మ:వీణ 7-45సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళా మండలి (మద్రాస్‌నుండి రిలే), 1-30శాస్త్రీయ సంగీతము (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రకృతిదర్శనము, కవి ప్రతిభ: రామరాయ భూషణ ప్రసంగము (హైద్రాబాద్ నుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై (మద్రాస్ నుండి రిలే) 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 ఫిల్మ్ గీతాలు, 8-55 విరామ సంగీతము(భ), 9-00 అం-వా, 9-15 సుగమ్ సంగీత్ (ఎ.భ), 9-30 సంగీతగోష్ఠి, 10-00 సంగీతనాటికలనుండికొన్ని కీర్తనలు(ఎ.భ), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నిజామాబాద్ పట్టణ కాంగ్రెసు కమిటీ

నిజామాబాద్, జూన్ 2

శ్రీ బి. రమేశ్ చందర్ నిజామాబాద్ పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు. శ్రీ మదన్‌లాల్ గుప్త ప్రధాన కార్యదర్శిగా, శ్రీ వీరయ్య కార్యదర్శిగా ఎన్నుకోబడినారు. కార్యవర్గానికి పదుగురు సభ్యులు ఎన్నుకోబడినారు.

మహబూబునగరము జోనల్ కాన్ఫరెన్సు

మహబూబ్‌నగరం, జూన్ 3

26-5-58 నగలు ఒంటి గంటకు మహబూబునగర్ మార్కెటింగ్ జోనల్ సెంటరు కార్యాలయములో అడ్వయిజరీబోర్డు చేర్‌మన్ శ్రీ విఠల్ రావు పవారు గారి అధ్యక్షతన మహబూబునగర్ జోనల్ కాన్ఫరెన్సు జరిగినది. యీ కాన్ఫరెన్సులో యీ జిల్లాకు సంబంధించిన అన్ని ప్రాథమిక సంఘాల ప్రతినిధులు మరియుకొందరు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ రామచంద్రరావు మహేంద్రికర్, కేంద్ర సంఘ అసిస్టెంటు మేనేజరుగారు సభను ప్రారంభిస్తూ నేడు, రేపు సంఘ కార్యకర్తలలో ఐక్యత తగ్గినది. చేనేత సంఘాలు నిర్మాణము చేసేటప్పుడు మనము సత్యం, న్యాయము, నిస్వార్థతతో పనిచేశాము కావున ప్రభుత్వముపై వత్తిడి తేగలిగాము. నేడుకూడా అరీతిగనే ప్రవర్తించవలసి యున్నది. మన సంఘాలలో రిబేటును దుర్వినియోగం చేస్తున్నారనే కళంకం రాకుండా మనము మెలగాలె. కేంద్రసంఘాధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్‌గారు కూడా మన కార్యకర్తలలో అవినీతికాని, స్వార్థతతో డబ్బు దుర్వినియోగం చేసే చెడ్డ బుద్ధి కాని కలుగకుండా మెలగాలని సందేశము పంపారని శ్రీ మహేంద్రికర్‌గారు నుడివారు

శ్రీ ఎరిశెట్టి చెన్నకేశవులు (కేంద్ర సంఘ చీఫ్ ఆర్గనైజర్లు) గారు తమ సందేశములో యిలా ప్రసంగించారు.

మన స్టేటులో ప్రాథమిక చేనేత సహకార సంఘాలను నిర్మాణంచేయుటలో డిపోమేనేజర్లతో ప్రథమమున ఏ రీతిగ పోరాడవలసి వచ్చిందో, యీనాడు కూడా ప్రాథమిక సంఘాలలో అధ్యక్ష, కార్యదర్శి పదవులను ఆక్రమించుకొని, నియంతలలాగా సంఘాలను నడిపిస్తుండేవారితోకూడా నేడు చేత పారిశ్రామికులు పోరాడి న్యాయమైన తమ హక్కులను పొందవలసి యుంటుంది పూర్వసంఘాల నిర్మాణములో త్యాగము చేసిన కార్యకర్తలందరు మళ్లీ సంఘాల కార్యక్రమాలను తమ చేతిలో తీసుకుని, ప్రస్తుతం సంఘాలలో జరుగుతుండే అవకతవకలను సరిదిద్దుట, సరిచేయుట ఎంతేని అవసరము. ప్రాథమిక సంఘాలవారు తమ ప్రాంతములలో మూడు హోలుగు ప్రదేశాలను నియమించుకొని, అప్రదేశానికిసమీపములోయున్న చేనేతవారిని సమీకరించి వారికి నేడు రేపు కలిగే క్లిష్ట పరిస్థితిని లోనువరిచి, వారు ఆర్థికంగా బలపడుటకు సోసకాలుగూర్చు వలయునని కోరారు.

ప్రభుత్వము నుండి లభించే రిబేటు కాని, గ్రాంటుకాని, దుర్వినియోగం చేయకుండా ప్రాథమిక సభ్యులకు న్యాయంగా లభించునట్లు చూడాలనియు, సంఘాధికారులందరున్యాయముగా వర్తించాలని నొక్కి వక్కాణించారు: మనము న్యాయంగావర్తించినవాడే మన నాయకుడైన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీగారికి గౌరవము గూర్చిన వారమగుదుము, లేకున్నవారి పేరుకు కళంకము తెచ్చినవారమగుదుము అని అన్నారు. సంఘాల వారుపలాటిఅవకతవకలుచేసినా ప్రభుత్వమువారు యీ సంఘాలను తమ స్వాధీనం చేసుకొని, వారి ఆఫీసర్ల ద్వారా నడుపగలరు. కాబట్టి అందరు నీతితో మెలగాలని నుడివారు.

సభాధ్యక్షులు శ్రీ విఠల్ రావు పవారు గారు యిలా ఉపన్యసించారు: మిల్లు, పవర్ లూమ్‌ను అన్ని స్టేటులలో ప్రోత్సహించేటప్పుడు మనము వాటిని వ్యతిరేకిస్తూయున్నా, బలవంతానైన మనపై దుర్దశానికి ప్రయత్నిస్తారు. కాబట్టి చేనేత పరిశ్రమకు శాశ్వత రక్షణ కల్గుటకు మిల్లుల నుండి కొన్ని రకాలు కేటాయించుటకు సతతంగా పోరాటము జరుపవలసియుంది

ప్రస్తుతం లభించే రిబేటు కూడా కొన్నాళ్ళవరకుపోవచ్చు. అట్టిప్రభుత్వ ఆర్థిక సహాయం చేసే చేతవారికి ఏ రీతిగా వుపయోగపడాలో మనము గమనించవలసిన అవసరమున్నది.

బ్యాంకుల పద్ధతి మనకు కొత్తదైనటువంటిది. రిజర్వు బ్యాంకు ద్వారా మనకు లభించే అప్పులు మనము దరఖాస్తులు పెట్టుకున్న తరువాత కూడా కొన్ని నెలలకు లభించవచ్చు. మనకు ప్రస్తుతము మాంద్యకాలములో స్వల్పకాలపుఅప్పులుయిస్తే చాలుననిమనము ప్రభుత్వమును కోరాలి.

ప్రభుత్వముమిల్లుకు, పవరులూమ్స్‌కు మరియు చేనేత వారికి వస్త్రోత్పత్తిని గూర్చి ఏ ఏ కోటా నిర్ణయిస్తుందో ఖచ్చితంగా మనకు తెలియాలి కోట్ల సంఖ్యలోగలచేనేతవారికిమిల్లుమరియు పవర్ లూమ్స్ వుత్పత్తులనుతగ్గించిఅధిక కోటా ఏర్పాటు చేయాలని కోరవలసియుంది. మనకు పీరలు, దోవతులు కేటాయించేఅంతవరకు మనము యీ విషయములో పోరాటము జరుపవలసియే వుంటుంది. ఏలాటి యిబ్బందులు వచ్చినా చేనేతవారు వెనుకంజవేయకపురోగమించాలని కోరారు.

చేనేత కు రకాలు కేటాయింపు, స్వల్పకాలపు అప్పులు, ఆక్ట్రాయ్ టాక్సు రద్దు, బ్లాక్ డెవలప్మెంటు మరియు కమ్యూనిటీ ప్రాజక్టులలో చేనేత వారికి తగిన ప్రాతినిధ్యము కలిగించాలని ప్రభుత్వాన్ని కోరుట మొదలగు తీర్మానములు అంగీకరించబడినాయి.

జోనల్ ఆఫీసరు కృతజ్ఞతతో సభలు గం॥ 5 లకు ముగిసింది.

ఆడగల, పేటాడగల శతవృద్ధులు

మాస్కో, జూన్ 3

ఈనాడు సోవియట్ జార్జియాలో పదివేల మందికి పైగా శతవృద్ధులున్నారు. వారిలో కొంతమంది యిప్పటికీ నృత్యం చేయగలుగుతున్నారు!

ట్సినగరీ గ్రామవాసి అయిన ఎమ్. ఖబులోవ్ అనే రైతు వయస్సు 140 సంవత్సరాలు అయినా ఇంకా రిపైరు కాదలుచుకోలేదు. ఎస్. ఆర్ బా అనే 124 ఏళ్ళ తోటమాలి రూసో - జపానీస్ యుద్ధంలో పనిచేశాడు. అయినా నేటికీ గుర్రపుస్వారి చేస్తాడు. అతని దంతాలన్నీ గట్టిగా ఉన్నాయి.

భాషా విషయక అల్పసంఖ్యాకుల కన్వెన్షన్

ఈ నెల 28న హైద్రాబాద్‌లో

హైదరాబాదు, జూన్ 3

భాషా విషయక అల్పసంఖ్యాకుల కమిటీ కార్యవర్గ సమావేశం హనుమాన్ టేక్డీలోని రేడియోసాఫికల్ హోలులో శ్రీ వినాయకరావు విద్యాలంకార్ ఎం. పి. అధ్యక్షతన జరిగినది. ఇందు హైద్రాబాద్ నగరంలో ఈనెల 28వ తేదీన భాషా విషయక అల్పసంఖ్యాకుల కన్వెన్షన్‌ను జరుపుటకు నిర్ణయింపబడినది. ఈ కన్వెన్షన్‌కు కన్వీనర్‌గా మజ్జూమ్‌మొహియొద్దీన్ ఉంటారు.

సోవియట్ దేశంనుండి సింహాళ ఎగుమతి

మాస్కో, జూన్ 3

నేడు సింహాలు ఆఫ్రికాలోను, వైద్యరక్షి ఆసియాలోను మాత్రమే దొరుకుతున్నాయి. అందువల్లనే ఇతర దేశాలన్నీ ఈ అపురూపమైన జంతువులు తమ జంతు ప్రదర్శనశాలలకు కావాలంటే పై ప్రాంతాలనుండి దిగుమతి చేసుకొంటుంటాయి.

ఒకప్పుడు సోవియట్ దేశంకూడా ఈ జంతువులను దిగుమతి చేసుకొంటుండేది. కాని గత పాతిక సంవత్సరాలుగా ఒక్క సింహమయినా దిగుమతి చేసుకొనబడలేదు. అయినప్పటికి సోవియట్ దేశపు సర్కస్‌లకూ, జంతు ప్రదర్శనశాలలకూ వాటి కొరత యేర్పడనే లేదు.

సింహాలు నిర్బంధంలో ఉన్నప్పుడు గూడా పిల్లలను కనిపెంచుతాయి. ఈ దేశంలో ప్రతి సంవత్సరము 75 నుండి 100 వరకు సింహాలుపుట్టి పెరుగుతున్నాయి. అందువల్ల వాటిని పై దేశాలకు యెగుమతి చేయడంకూడా సాధ్యమవుతున్నది.

ఈ విధంగా సోవియట్ దేశం గత సంవత్సరం ప్రజా రైనాకు ఇరవై తొమ్మిది సింహాలను ఎగుమతి చేసింది. మళ్ళీ ఈ మధ్య రెండు సింహాలకు ఆర్డరు వచ్చింది.

హైద్రాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు

సహకార మంత్రి మెహదీ నవాజ్ జంగ్‌చే ప్రారంభోత్సవం

హైద్రాబాద్, జూన్ 3

హైద్రాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు ఆంధ్రప్రదేశ్ సహకార మంత్రి మెహదీ నవాజ్ జంగ్ ప్రారంభోత్సవంచేస్తూ సహకార బ్యాంకులు తమకు ఉపయోగకరంగా ఉండుటకై ప్రజలు వాని పర్కింగ్ మరియు షేర్ ధనమును హెచ్చింపచేయాలని కోరారు. కొద్ది పెట్టుబడిగల బ్యాంకులనుండి అప్పుల కోరడం బిచ్చగానివద్ద బిచ్చమెత్తడమేనని వర్ణించారు వీరు.

తెలంగాణా ప్రాంతంలోని జిల్లా బ్యాంకులకంటే ఆంధ్రలోని సహకార బ్యాంకులు ఎక్కువ వర్కింగ్ క్యాపిటల్‌ను కలిగి ఉన్నాయని సూచించారు సహకార మంత్రి.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ అచ్యుతరెడ్డి తెలంగాణా ప్రాంతంలోని సహకార బ్యాంకులు ఎదుర్కొంటున్న అన్ని ఇబ్బందులకు సహకార శాఖే కారణమన్నారు. తెలంగాణాలాంటి అభివృద్ధిలోప ప్రాంతంలో సహకార ఉద్యమం పట్ల ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధతీసుకోవాలని కోరారు వీరు.

హైద్రాబాద్ జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షులు ఎ. హెచ్. వెంకటరావు అతిథులకు కృతజ్ఞతల అర్పించారు.

తెలంగాణా ప్రదేశ్ ఎఱుకల సంఘం

సికింద్రాబాద్, జూన్ 3

"తెలంగాణా ప్రదేశ్ ఎఱుకల సంఘం" సర్వసభ్య సమావేశమునకు కేంద్ర సంఘాధ్యక్షులు శ్రీ యస్. సి. హెచ్. మారుతిరావు, బి. ఎ. గారు అధ్యక్షత వహించారు. త్వరలో ఏర్పాటు కానున్న ఆంధ్రప్రదేశ్ ఎగువ సభలో తమ కులంవారికి ప్రాతినిధ్యం వుండాలంటూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ పీడతల రంగారెడ్డిగారికి సమర్పించు వినతిపత్రాన్నా మోదిస్తూ ఈ క్రింది తీర్మానము చేయబడింది.

"ఎఱుకల, యానాది, వడ్డెర, సుగాలిలను పేర ఆంధ్రప్రదేశంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న వారి సంఖ్య పదిహేను లక్షలు అది తెలంగాణవరకే పరిమితమైనచో ఐదు లక్షలు జీవిస్తున్నారు. కాలగమనాన్ననుసరించి ఎన్నో కులాలు అభివృద్ధి చెందాయి, కాని ఈ కులాల పరిస్థితి మాత్రం మారలేదు. అవిద్య, అజ్ఞానం ఆర్థిక మాంద్యం, అనాదరణ ప్రత్యక్ష కారణాలు కానిచేశానికి స్వాతంత్ర్యం రావడంతో వీరి బ్రతుకులో కూడా ఆశాకిరణం వుదయించింది. రాజ్యాంగంద్వారా సంక్రమించిన హక్కులతో సక్రమంగా అభ్యున్నతి పొందే అవకాశం కలిగింది. అటువంటి వాటిలో నిదే ఈ ఎగువ సభ నిర్మాణం కనుక ఇప్పుడు ఈ జాతి జీవితంలో వస్తున్న మార్పుల కనుగుణంగా మరి కొద్ది విస్తృతాభివృద్ధి జరుగవలెనన్నచో వీరికి సంబంధించిన ప్రతినిధికరీ ఎగువ సభలో నుండడ మెంతైనా అవసరం అన్ని కులాలు, వర్గాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో మా ఈ కోర్కె అనుచితమేమీ కాదు. దానికి తగిన పూర్తి అవకాశం కల్పించవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెసును కోరుతున్నాము.వరంగల్లు వాస్తవ్యుడు, శ్రీ కె. వీరయ్యగారిని జనరల్ స్థానంద్వారా గాని, గవర్నరు నామినేషన్ ద్వారా గాని ఎగువ సభకు తీసుకొనవలసిందిగా పి. కాం. అధ్యక్షులను కోరుచున్నాము".

పోయిన కారు పట్టుబడి

హైద్రాబాద్, జూన్ 3.

గత నెల 31 వ తేదీన అబిడ్ రోడ్డున గల ప్యాలెస్ టాకీస్ వద్ద అపహరింపబడిన ఆస్టిన్ కారును నగర పోలీస్ ట్రైక్స్ బ్రాంచివారుపట్టుకున్నారు. ఈ కారు యజమాని నత్తులాల్, సినిమాను చూడటానికి వచ్చి తిరిగి చెళ్ళుటకు కారుకోసం చెకగా అది దొరకలేదు. పోలీసులు చెకగా ఇది ఆసఫ్‌నగర్ వద్దగల టోలిచౌకివద్దవదలబడిఉన్నది.

స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు కర్నూలుకు బయలుదేరివెళ్లి జూన్7వ తేదీన తిరిగి వస్తారు.

స్టేట్ సోషల్ వెల్ఫేర్ ఎడ్వయిజరీ బోర్డు
10.2.2; ఎ. సి. గార్డ్స్ హైదరాబాదు-4

గ్రామ సేవికా శిక్షణ

కస్తూరిబాయి గ్రామసేవికా శిక్షణ కేంద్రము
-సీతానగరము-

కస్తూరిబాయి గ్రామసేవికా శిక్షణ కేంద్రము
-హైదర్ షాకోట్-

తూర్పు గోదావరి జిల్లాలో సీతానగరములోను, హైదరాబాదు జిల్లాలో హైదర్ షాకోట్‌లోను, గ్రామసేవికలకుగాను ఒక సంవత్సరము శిక్షణ యివ్వబడుతుంది. 1959 జూలైలో ప్రారంభం కాగల ఈ శిక్షణకు గాను సీతానగరములో 80మంది స్త్రీలను హైదర్‌షాకోట్ కేంద్రములో 80 మంది స్త్రీలను చేర్చుకొందురు. శిక్షితలైనవారు, కేంద్ర సమాజ కల్యాణ సంస్థయొక్క సంక్షేమ విస్తరణ ప్రణాళిక గ్రామీణ కేంద్రాలలో కార్యకర్తలుగా పనిచేయుటకు అంగీకరింపవలెను. అట్టి అంగీకారము బాండు రూపంలో తీసుకొనబడును. ఉద్యోగ కాలంలో అన్ని అలవెన్సులతో కలిసి రమారమి నెలకు రూ. 75/- జీతమియ్యబడును. శిక్షణ కాలములో శిక్షణ, భోజనము, వసతి ఖర్చులన్నిటిని పైసంస్థ భరించగలదు.

శిక్షణకు అర్హతలు

(1) కనీసము 8వతరగతి లేక మూడవఫారములో ఉత్తీర్ణులై ఉండవలెను.
(2) తెలుగు బాగుగా మాట్లాడుట, వ్రాయుట అవసరము.
(3) కుట్టు, ఎంబ్రాయిడరీ, సంగీతము మొదలైన విద్యలలో ప్రభుత్వ డిప్లమాలు కలిగియుండుట ప్రత్యేక అర్హతగా పరిగణింపబడును,
(4) వయస్సు 20-35 సంవత్సరములుండవలెను.
(5) గ్రామీణ కార్యక్రమాలలో పాల్గొన్న అనుభవము సంక్షేమ సేవా సంస్థలలో పొందిన తర్ఫీదు, ప్రత్యేక అర్హతలుగా గుర్తించబడును.

పై వివరములన్నింటిని పూర్తిగా తెలియజేస్తూ పెస్టిమోనియల్సు సర్టిఫికేట్ల కాపీలను దరఖాస్తులతో ఆవరచి యీ క్రింది సంతకము చేసినవారికి జూన్ 15వ తేదీలోపున పంపవలెను. దరఖాస్తు దారులు ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చులతో పిలిచిన స్థలములలో హాజరగుటకు సిద్ధముగా యుండవలెను.

శ్రీమతి మానుమాబేగం,
వైస్ చైర్మన్.

వివేక్‌వర్ధిని ఉన్నతపాఠశాల

హైదరాబాద్-(ద)

పాఠశాల 1958 సం॥ జూన్ 2 వ తేదీన తెరువబడును. V నుండి X వరకు (హెచ్. యస్. సి. ఇంగ్లీషు, మరాఠి మీడియంలో) మరియు VIII నుండి XI వరకు (మల్టిమర్పస్ విధానము- ఇంగ్లీషు, మరాఠి మీడియంలో) క్లాసులకు ప్రవేశము 1958 సం॥ జూన్ 3 తేదీ నుండి ప్రారంభమగును. తెలుగు, మరాఠి, కన్నడం, ఉర్దు, అండ్ తమిళము ప్రథమ భాషగా విద్య జరుపుటకు ఏర్పాట్లు చేయబడినవి.

సం॥ యం. వి. షాచి.
హెడ్ మాస్టరు.

ది వర్మా ఫార్మసి ప్రై. లిమిటెడ్ పూనా- 2

ప్రభాత్ మంజన్

పై కంపెనీవారిచే తయారు కాబడిన ప్రభాత్ మంజన్ ఇది బజారులో వాడు మంజనుకన్న శాస్త్రోక్తముగా తయారు చేయబడిన పండ్లపొడి ఇది పండ్లను తెలుపు చేయుటయే కాక అన్ని క్రిములను దూరముచేసి నోటియందు దుర్వాసనలేకుండా చేయును. ఇది వన ఓషధి ప్రకారము తయారు చేయబడినది.

ప్రతిచోట అమ్మబడును.

వసిబిడ్డలను చదివించుటకు పాఠము

అ ఆ ఇ ఈ

వసిబిడ్డలు బాలా బలహీనులు మరియు పుష్టిలేని వారగుటచే వారిని కాపాడుట ముఖ్యమనది వారిలో బలమును చేకూర్చు కొనుశక్తి సామర్థ్యములు చాల ఉన్నప్పటికిగూడ వారికి శక్తి నిచ్చు ఆహారము అవుషధము పోషణము సక్రమంగా సమకూర్చినచో పెరుగుతున్నటు వంటి శరీరమునకు "నానిహాల్" అనుమందును వాడించినచో శరీరమునుగట్టి పటిష్టధనుగా నుండి యితర ఎజబ్బునకు రానియ్యక కాపాడును.



నానిహాల్

వసిబిడ్డల ఆరోగ్యమును కాపాడును

నానిహాల్ గ్రైప్ సిరప్

(నీల రంగు డబ్బలో)

పిల్లల క్రింది రోగాలలో ఉపయోగ పడును

మలబద్ధకం ● అపచనం ● పాలుపోయడం ● విరోచనాలు ● వంట్లువచ్చుట ● యుక్రేతిమతిత్లె ● పెరుగుట ● నిద్రలో భయపడుట ● నొప్పివచ్చుట నోల్లుకొరుట ● దహం ● క్రిమినాశక

నానిహాల్ బేబి టూనిక్

(ఎఱ్ఱ రంగు డబ్బలో)

శరీరక దౌర్బల్యం ● బాలక్షయ ● యెముకలు పెళుసుబడుట మరియుఅంకరపొవుట లేకయెముకలమీద వాపువచ్చుట ● చిగుళ్లనాయుట ● రొగానికరగా సంకటదౌర్బల్యం ● గజ్జి ● జోళ్లవాపులు ● నొప్పి వచ్చుట ● పడిశము-జలి ●

హుందర్ దవాఖాన (రిజి) ఢిల్లి

బ్రాంచీలు:-
[1] పత్థర్‌ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర. [3] డబీర్‌పుర.
[4] వరంగల్. [5] విజయవాడ.

సాంకేతిక విద్య శిక్షణశాఖ, ఆంధ్రప్రదేశ్

రాష్ట్రంలోని పాలిటెక్నిక్స్ అండ్ మైనింగ్ సంస్థలలో డిప్లొమా కోర్సులలో ప్రవేశం.

1. ఈశాఖ ఆధ్వర్యం క్రిందగల విద్యాసంస్థలలో డిప్లొమా కోర్సులలో ప్రవేశములకొరకు, నివాస, ఎకడెమిక్ అండ్ ఇతర యోగ్యతలను సంతృప్తిపరచు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పకొన్ని కోర్సుల విషయములలో ప్రతికూలమైన ఏర్పాట్లు చేయబడినవో అట్టివి మినహా మిగతావాటికి ఏమండలములలో నివసించు అభ్యర్థులకు ఆమండలములలో గల సంస్థలయందే ప్రవేశమునకు అర్హులు అయినప్పటికి ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భముగా రెండు మండలములకు ఆంధ్రప్రదేశ్ నుండి బదిలీకాబడిన గవర్నమెంటు ఉద్యోగస్తులమీద ఆధారపడువారు, అట్టి ఉద్యోగి బదిలీకాబడిన మండలములో ఉన్న సంస్థలో ప్రవేశముకొరకుకూడ దరఖాస్తు పెట్టుకొనవచ్చును. అయితే అట్టివారు బదిలీకాబడిన ఉద్యోగి పై అధికారినుండిగాని లేక వారి ఆఫీసు అధిపతినుండిగాని సదరు ఉద్యోగి బదిలీ మరియు అభ్యర్థి పోషణను ఋజువుచేస్తూ ఒక సర్టిఫికెట్టు పంపవలెను.

2. ఒక ప్రాంతములో నివసించుచూ మరియొక ప్రాంతములో గల సంస్థలయందు ఇవ్వబడు కొన్ని కోర్సులలో ప్రవేశముకొరకు ఆశించు అభ్యర్థుల విషయములో సీట్లు ఈ క్రింద చెప్పబడిన రీతిగా కేటాయించబడినవి.

విద్యాసంస్థలు మరియు కోర్సులు	కేటాయింపబడిన సీట్లు
ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడలో చేపల టెక్నాలజీ & నావిగేషన్.	తెలంగాణలో నివాసులకు 5 సీట్లు.
గవర్నమెంట్ టెక్నికల్ కాలేజి హైదరాబాదులో టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్.	ఆంధ్రప్రదేశ్‌లో నివాసులకు 5 సీట్లు.
కొత్తగూడెములో మైనింగ్ సంస్థ	ఆంధ్రప్రదేశ్‌లో నివాసులకు 10 సీట్లు.
గూడూరులో మైనింగ్ సంస్థ.	తెలంగాణ నివాసులకు 10 సీట్లు మరియు మద్రాసు రాష్ట్రమునుండి వచ్చువారికి 6 సీట్లు.

3. నియమితఫారముమీద దరఖాస్తులు ఆయా ప్రిన్సిపాల్స్‌చే 1958 సం॥ జూన్ 25వ తేది సా॥ 5-0 గం॥ల వరకు తీసుకొనెదరు.

4. (ఏ) రాష్ట్రములో రెండుప్రాంతములయందు గల సంస్థలలోను, అంధ్రప్రదేశములో మూడు ప్రాంతముల యందుగల సంస్థలలోను ప్రవేశముకొరకు దరఖాస్తు ఫారములు వేరుగాను, ప్రత్యేక రంగులలోను గలవు. దరఖాస్తులలో అభ్యర్థి ఏప్రాంతమునకు చెందినది విస్పష్టముగా తెలుపవలెను. మరియు ఈక్రింద 6వ పేరాగ్రాఫ్‌లో తెలిపిన ప్రకారము సరియైన దరఖాస్తుఫారము పొందుటకుగాను, ఆ ప్రాంతమునకు చెందిన ఆఫీసరుకు మాత్రమే దరఖాస్తు పెట్టుకొనవలెను. ప్రతిదరఖాస్తు ఫారముఖరీదు 50 నయాపైసలు. ఈపైకము ప్రిన్సిపాల్‌వారి కార్యాలయములో నగదు చెల్లించవలెను లేదా మనియార్డరుద్వారా పంపవలెను. పోస్టల్ ఆర్డర్లు మరియు పోస్టల్ స్టాంపులు అంగీకరింపబడవు. ప్రతిదరఖాస్తుతో పోస్టాఫీసునుండి పొందిన మణియార్డరు రసీదు జతపరచి 15 నయాపైసలు స్టాంపు అంటించిన 9"×4" సైజుగల కవరుమీద వారిఒడను స్పష్టముగా వ్రాసి పంపవలెను. పైవిధానము అనుసరించిన దరఖాస్తులు, మరియు యస్. యస్. యల్. సి. / హెచ్. యస్. సి. పరీక్షా ఫలితములు ప్రచురణకు ముందు వచ్చిన దరఖాస్తులు పరిశీలింపబడవు మరియు ఒకసారి చెల్లింపబడిన దరఖాస్తువెల ఏకారణములవల్లగాని వాపసు ఇవ్వబడదు.

(బి) ప్రతికోర్సుకు వేరు దరఖాస్తులు పంపవలెను.

(సి) అభ్యర్థి నివసించు ప్రాంతములో ఇతర సంస్థలయందు ఈకోర్సు ఉన్నప్పటికి, ఒకఅభ్యర్థి ఒకకోర్సుకు మాత్రము దరఖాస్తుపంపవలెను.

5. సంస్థలు మరియు కోర్సులు

అన్నికోర్సులు 3 సం॥లు కాలముగలవి.

(i) ఆంధ్రప్రాంతం;

(ఏ) విశాఖపట్నం పాలిటెక్నిక్, విశాఖపట్నం:

(1) సివిల్ ఇంజనీరింగ్ (2) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (3) మెకానికల్ ఇంజనీరింగ్.

(బి) ఆంధ్రపాలిటెక్నిక్, కాకినాడ:

(1) ఆటోమొబైల్ ఇంజనీరింగ్ (2) సివిల్ ఇంజనీరింగ్ (3) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (4) ఫిషరీస్ టెక్నాలజీ & నేవిగేషన్ (5) మెకానికల్ ఇంజనీరింగ్ (6) రేడియో ఇంజనీరింగ్.

(సి) వుయ్యూర్ పాలిటెక్నిక్, వుయ్యూర్:

(1) సివిల్ ఇంజనీరింగ్ (2) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (3) మెకానికల్ ఇంజనీరింగ్.

(డి) శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్, తిరుపతి:

(1) సివిల్ ఇంజనీరింగ్ (2) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (3) మెకానికల్ ఇంజనీరింగ్.

(ఇ) అనుబంధ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కాలేజి, అనంతపూర్:

(1) సివిల్ ఇంజనీరింగ్ (2) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (3) మెకానికల్ ఇంజనీరింగ్.

(యఫ్) మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, గూడూరు:

మైనింగ్ ఇంజనీరింగ్ (నాన్‌కోల్ మైనింగ్).

(ii). తెలంగాణ ప్రాంతం:

(ఏ) గవర్నమెంట్ టెక్నికల్ కాలేజి, హైదరాబాద్:

(1) ఆటోమొబైల్ ఇంజనీరింగ్ (2) సివిల్ ఇంజనీరింగ్ (3) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (4) మెకానికల్ ఇంజనీరింగ్ (5) టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్.

(బి) వరంగల్ పాలిటెక్నిక్, వరంగల్:

(1) సివిల్ ఇంజనీరింగ్ (2) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (3) మెకానికల్ ఇంజనీరింగ్.

(సి) మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, కొత్తగూడెం:

(సికింద్రాబాద్‌లో బాలుర టెక్నికల్ హైస్కూల్ యందు తాత్కాలికముగా పెట్టబడినది)

(1) మైనింగ్ ఇంజనీరింగ్ (కోల్ మైనింగ్)

6. దరఖాస్తుఫారములు ఈ క్రింద చెప్పబడిన ప్రిన్సిపాల్స్ కార్యాలయములనుండి పొందగలరు. మరియు వీటిని ఆయా ప్రిన్సిపాల్స్ వారికే పంపవలెను.

ఆంధ్రప్రాంతంలో పాలిటెక్నిక్ కోరకు దరఖాస్తులు

ఉత్తరప్రాంతపు నివాసుల అభ్యర్థుల నుండి యల్. సి. ఇ; యల్. ఇ. ఇ. యల్. యం ఇ. కోర్సులో ప్రవేశముకొరకు, కార్యాలిక నివాసులు మరియు ఇన్పుడు నివాసులు.	ప్రిన్సిపాల్. విశాఖపట్నం పాలిటెక్నిక్, విశాఖపట్నం(4)
మధ్యప్రాంతపు నివాసుల అభ్యర్థుల నుండి యల్. సి. ఇ; యల్. ఇ. ఇ; యల్. యం. ఇ; కోర్సులకు.	ప్రిన్సిపాల్, వుయ్యూర్ పాలిటెక్నిక్ వుయ్యూర్.
దక్షిణప్రాంతపు నివాసుల అభ్యర్థుల నుండి, యల్. సి. ఇ; యల్. ఇ. ఇ; యల్. యం, ఇ. కోర్సులకు.	ప్రిన్సిపాల్ శ్రీ వెంకటేశ్వర పాలిటెక్నిక్ తిరుపతి
ఆంధ్రప్రాంతపు నివాసుల అభ్యర్థుల నుండి యల్. సి. ఇ; యల్. ఇ. ఇ. కోర్సులకు.	ప్రిన్సిపాల్ ఆంధ్రపాలిటెక్నిక్ కాకినాడ.
ఆంధ్రప్రదేశ్ నివాసుల అభ్యర్థుల నుండి యల్. యఫ్. టి. అండ్ యస్. కోర్సులకు.	ప్రిన్సిపాల్ ఆంధ్రపాలిటెక్నిక్ కాకినాడ.

గవర్నమెంట్ టెక్నికల్ కాలేజి, హైదరాబాద్ అండ్ పాలిటెక్నిక్, వరంగల్, లో ప్రవేశమునకు దరఖాస్తులు.

తెలంగాణ ప్రాంతపు అభ్యర్థులనుండి యల్. సి. ఇ; యల్. సి. ఇ; యల్. ఇ. ఇ; యల్. యం. ఇ. కోర్సులకు	ప్రిన్సిపాల్ గవర్నమెంట్ టెక్నికల్ కాలేజి, మిస్టు కాంపౌండు, హైదరాబాద్-(4)
ఆంధ్రప్రదేశ్ అభ్యర్థులనుండిటెలిసెమీ యేట్ టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సుకు.	డిటో

మైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్, గూడూర్ అండ్ కొత్తగూడెంలో

ప్రవేశమునకు దరఖాస్తులు:

ఆంధ్రప్రదేశ్ మొత్తం అభ్యర్థులనుండి.	స్పెషల్ ఆఫీసర్, మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, గూడూరు.
కేటాయించబడిన సీట్లకు మద్రాసు రాష్ట్రమునుండి వచ్చు అభ్యర్థులనుండి.	దరఖాస్తుఫారములు స్పెషల్ ఆఫీసర్, మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, గూడూరు, వారి కార్యాలయము నుండి పొందవలెను. పూర్తిచేయబడిన దరఖాస్తులు మద్రాసు గవర్నమెంట్, పారిశ్రామిక సహకార, కార్మికశాఖవారి ద్వారా పంపవలెను.

7. పైన చెప్పబడిన ప్రకారము నియమిత ఫారములమీదగాక ఇతర త్రావచ్చిన దరఖాస్తులు మరియు పైన తెలుపబడిన ప్రకారము గాక ఇతర ఆఫీసర్ల పేర వచ్చిన దరఖాస్తులు గమనింపబడవు.

8. రాష్ట్రములోని ఆంధ్రప్రాంతము, అభ్యర్థుల ఎన్నికకుగాను మూడు మండలములుగా విభజింపబడినది:-

ఉత్తరమండలము:	శ్రీకాకుళము మరియు విశాఖపట్టణము జిల్లాలు.
మధ్యమండలము:	తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి కృష్ణ మరియు గుంటూరు జిల్లాలు
దక్షిణమండలము:	నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురము మరియు కర్నూలు జిల్లాలు.

9. ప్రవేశమునకు విద్యాయోగ్యతలు

I. ఆంధ్రప్రాంతము

(ఎ) ఆటోమొబైల్ ఇంజనీరింగ్ (బి) సివిల్ ఇంజనీరింగ్ (సి) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (డి) మెకానికల్ ఇంజనీరింగ్ (ఇ) రేడియో ఇంజనీరింగ్ (యఫ్) మైనింగ్ ఇంజనీరింగ్	(ఎ) లెక్కలు, ప్రకృతిశాస్త్రము, లేక రసాయనశాస్త్రము ఐచ్ఛికంగా యస్. యస్. యల్. సి. పరీక్షలో విశ్వవిద్యాలయపు కోర్సులలో ప్రవేశమునకు వీలగునట్లు ఉత్తీర్ణులై యుండవలెను. లేదా 1950 సంవత్సరము మరియు అంతకు పూర్వము ప్యాసు అయిన వారి విషయములో పబ్లిక్ సర్వీస్ పరీక్షలో ప్యాసు లేదా సమానమైనది.
(బి) ఫిషరీస్ టెక్నాలజీ అండ్ నేవిగేషన్.	లేదా (బి) ప్రీ టెక్నికల్ కోర్సు లేదా ఎకడమిక్ కోర్సు సెలెక్టుచేసుకొని విశ్వవిద్యాలయపు కోర్సులలో ప్రవేశమునకు వీలగునట్లు యస్. యస్. యల్. సి. లో ప్యాసై యుండవలెను. లేదా 1951 సంవత్సరములో ప్యాసైన వారి విషయములో పబ్లిక్ సర్వీస్ పరీక్షలో గాని లేక సమానమైన దానిలో గాని ప్యాసు. (సి) కంపోజిట్ మేథమేటిక్స్‌తో ఎకడమిక్ కోర్సు తీసుకొనిగాని లేక విభాగించబడిన కోర్సులప్రకారము ఇంజనీరింగ్‌తో ప్రీ టెక్నలాజికల్ కోర్సునితీసుకొనిగాని యస్. యస్. యల్. సి. పరీక్షలో కృతార్థులై యూనివర్సిటీకోర్సులలో ప్రవేశం కొరకు అర్హతకలిగి ఉండవలెను లేక 1952 సంవత్సరము మరియు అటుతరువాత కృతార్థులైన వారి విషయములో పబ్లిక్ సర్వీస్ పరీక్ష గాని లేక సమానమైనదానిలోగాని ప్యాసు.
	(డి) ప్రకృతిశాస్త్రము, రసాయనశాస్త్రము, వృక్షశాస్త్రము లేక జంతుశాస్త్రములు ఐచ్ఛికంగా యస్. యస్. యల్. సి. పరీక్షలో కృతార్థులై యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశమునకు వీలగునట్లు ఉత్తీర్ణులై యుండవలెను. (లేక) 1950 సం॥ లో గాని లేక అంతకుపూర్వము గాని ఉత్తీర్ణులైన వారి విషయములో పబ్లిక్ సర్వీస్ పరీక్ష.
	లేదా (ఇ) 1951 సం॥ లో ఉత్తీర్ణులైనట్లయితే వారు ఎకడమిక్ కోర్సుతో గాని లేక ప్రీ టెక్నలాజికల్ కోర్సుతో యస్. యస్. యల్. సి. పరీక్షలో కృతార్థులై యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశానికి అర్హతకలిగి యుండవలెను (లేక) సమానమైనది.
	లేదా (సి) 1952 సం॥ లో గాని లేక అతరువాత ఉత్తీర్ణులైనట్లయితే వారు ఎకడమిక్ కోర్సుతో గాని లేదా జనరల్ లేక కంపోజిట్ మేథమేటిక్స్‌లలో ఏదైన ఒకదానితో ప్రీ టెక్నలాజికల్ కోర్సుతో గాని యస్. యస్. యల్. సి. పరీక్షలో కృతార్థులై యూనివర్సిటీ కోర్సులకు ప్రవేశానికి అర్హతకలిగి యుండవలెను. లేక సమానమైనది.

10. జనరల్ మేథమేటిక్స్ లో యస్. యస్. యల్. సి. పరీక్షలోను మరియు ఇంటర్‌మీడియట్ పార్టు III లో లెఖలు, ప్రకృతిశాస్త్రము రసాయనశాస్త్రము గ్రూపుగా ఉత్తీర్ణులైన అభ్యర్థులను కంపోజిట్ మేథమేటిక్స్‌లో యస్. యస్. యల్. సి. పరీక్షలో ప్యాసైన వారితో సమానముగా పై కోర్సులలో ప్రవేశానికి పరిగణింపబడుదురు.

II. వయస్సు పరిమితి:

1958 సం॥ జులై 1 వ తేది నాటికి అభ్యర్థుల వయస్సు 15 సంవత్సరములు పూర్తి అయి ఉండవలెను కాని 21 సంవత్సరములు పూర్తి అయి ఉండకూడదు. వెనుకబడ్డ తరగతుల అభ్యర్థుల గరిష్టవయస్సు విషయములో 1 సంవత్సరమున్నూ నిమ్నజాతులు, కొండతరగతులకు చెందిన అభ్యర్థుల గరిష్టవయస్సు విషయములో 3 సంవత్సరముల వరకున్నూ సడలింపబడును.

ప్రవేశమునకు విద్యాయోగ్యతలు

II తెలంగాణ ప్రాంతం

(12) మెట్రిక్యులేషన్ లేదా మేథమేటిక్స్ లేక సైన్సు ఆప్షనల్ సబ్జక్టులుగా హెచ్. యస్. సి. లేదా హెచ్. యస్. సి. టెక్నికల్ లేదా సమానమైనదానిలో ఉత్తీర్ణులై యుండవలెను.

(13) (ఏ) యల్. ఏ. ఇ; యల్. సి. ఇ; యల్. ఇ. ఇ; యల్. యం. ఇ; యల్. టెలికాం ఇంజనీరింగ్; మైనింగ్ ఇంజనీరింగ్; యల్. యఫ్. టి; అండ్ నేవిగేషన్ కోర్సులకు ప్రవేశములు చేయుటలో లెఖలు, ప్రకృతిశాస్త్రము రసాయనశాస్త్రములు పార్టు III క్రింద ఇంటర్ మీడియేట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మరియు లెఖలు ప్రకృతిశాస్త్రములు పార్టు "బి" క్రింద ప్రీ యూనివర్సిటీకోర్సు పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు కొంత ప్రాముఖ్యము ఇవ్వబడును.

(బి) పై కోర్సులలో ఏదానికైనను హెచ్. యస్. సి. (టెక్) పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు కొంత ప్రాముఖ్యము ఇవ్వబడును.

14. వయస్సు పరిమితి:

1958 సం॥ జులై 1 వ తేదినాటికి అభ్యర్థుల వయస్సు 15 సం॥ లు పూర్తి అయి ఉండవలెను. కాని అదేతేదీనాటికి అభ్యర్థుల వయస్సు 21 సం॥ లు పూర్తి అయి ఉండకూడదు. వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థుల గరిష్ట వయస్సుపరిమితిలో ఒక సంవత్సరమున్నూ, నిమ్నజాతులు, కొండతరగతులకు చెందిన అభ్యర్థుల గరిష్టవయస్సు పరిమితిలో 3 సంవత్సరముల వరకున్నూ సడలింపబడును.

సం॥ సి. వి. డి. మూర్తి

నారాయణగూడ హైదరాబాద్-(ద)-1. } సాంకేతిక విద్యాశిక్షణశాఖ డైరెక్టరు ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ప్యారడైజ్ ఉన్నత పాఠశాల

(లకడ్‌కోట్, చత్తాబజార్, హైదరాబాద్)

ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటుచే గుర్తింపబడి సహాయము చేయబడుచున్నది.

మేనేజింగ్‌కమిటిచే వ్యవహరింపబడుచున్నది.

(ప్రెసిడెంట్ డా॥ కె. యస్. వాఘ్రే)

5, 6, 8, 9, 10 క్లాసులకు తెలుగు అండ్ ఉరుదు మీడియం గలదు.

ప్రవేశములు: 11-6-1958 నుండి సీట్లు పరిమితమైనవి. త్వరలో మీ సీటును పొందండి.

ప్రిన్సిపాల్.

చిట్ టెండర్ నోటీసు

శ్రీకాకుళం పట్టణములో ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల భవనము బేసిమెంటుపైని కట్టుటకు తే. 25-6-1958 సాయంత్రం గం. 4లు వర్కు శ్రీకాకుళం డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారిచే సీలు టెండర్లు స్వీకరించబడును.

రెవిన్యూ డిపోజిట్టు క్రింద స్టేటు బ్యాంకులోగాని ట్రెజరీలలోగాని చలానా రూపంలో కట్టవలసిన ధరావత్తు సొమ్ము.....	రూ. 10,000లు

పూర్తి టెండరు ఫారము ఖరీదు అమ్మకపు పన్ను సహా రు. 15-30 న. పై. టెండరు ఫారములు దొరుకు తేది 15-6-1958; కంట్రాక్టు ఫారము కె 2.

సూపరింటెండింగు ఇంజనీరు, భవళేశ్వరం సర్కిలు.

కార్యదర్శి, బోర్డు ఆఫ్ ఇండియన్ మెడిసిన్

మోతిగల్లి, హైద్రాబాద్-2

తెలంగాణాలో, భారతీయ వైద్య విధానాలను అనుసరించే ప్రాక్టిషనర్‌ల వద్ద నుండి రిజిస్ట్రేషన్ నిమిత్తం 1-6-1958 నుండి పైన పేర్కొన్న కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడును. స్వయంగావచ్చి 25 నయాపైసలు చెల్లించి గాని లేక 40 నయా పైసలు మనియార్డరు ద్వారా పంపి గాని, నిర్ణీత దరఖాస్తు ఫారము పొందవచ్చును. రిజిస్టరు చేయబడుటకు కావలసిన యోగ్యతలు వగయిరా యితర వివరములు, పైన పేర్కొన్న కార్యాలయములో విచారించి తెలుసుకో వచ్చును.

స్పెషల్ ఆఫీసర్

ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంట్.

23 వ సంయుక్త వారం

ఫిల్మిస్థాన్ వారి

'తుమ్‌సా నహీ దేఖ్'

(హిందీ)

తా॥ షమ్మికపూర్, అమితా, ప్రాణ్, బి. యం. వ్యాస్.

సంగీతం:- ఓ. పి. నాయర్.

దిల్ షాద్ - హైదరాబాద్.

(CIMA) ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

5 వ విజయవంతమైన వారము

నేషనల్ టాకీ డిస్ట్రిబ్యూటర్స్ సమర్పించు

శివకామిని వారి

వీరఖడ్గం

(తెలుగు)

అజంతా - సికింద్రాబాదు.

(Trupix) ఫ్రమియా రిలీజ్.

శంకరంపేట కౌలుదార్ మహాసభ

శంకరంపేట, జూన్ 3

శ్రీ విళంబినామ సం॥ జ్యేష్ఠ బ॥ 3 బుధవారం ది. 4-6-58 సాయంగంటల నుండి ఆందోలు తాలూకాకు చెందిన రక్షిత కౌలుదార్ల మహాసభ శంకరంపేట గ్రామమున శ్రీ గొ. ఎన్. రాంచంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగారి అధ్యక్షతన జరుగును.

శ్రీ గొ. జె. వి. నర్సింగరావు విద్యుచ్ఛక్తి నీటిపారుదల శాఖామంత్రి (అం. ప్ర.) శ్రీజె. రామారెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్య నిర్వాహక సభ్యులు ఈమహాసభలో పాల్గొని సందేశముల నొసగెదరు.

ఇంకా శ్రీయుతులుగుండంవీరయ్య ఎం.ఎల్.ఏ. మెదక్ జిల్లా కాంగ్రెస్ సంఘఉపాధ్యక్షులు ఆర్. వెంకటేశ్వరరావు ఎం.ఎల్.ఏ మెదక్ జిల్లా కాంగ్రెసు కార్యదర్శి ఎస్. లక్ష్మారెడ్డి తాలూకా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు మున్నగువారు మహాసభలో పాల్గొందురు. ఈమహాసభలో రక్షితకౌలుదార్లకుగల హక్కులను తెలుపుతూ వ్యవసాయదార్ల సమస్యలు, నేటి ప్రభుత్వ విధానమునుగురించి ఉపన్యాసములు, తీర్మానములు గావించబడును.

—...

కురుమ కుల సంఘం స్థాపన

నారాయణపేట, జూన్ 2

తేదీ 27-5-58రోజు మంగళవారం న కురుమకుల సంఘ సమావేశం అజీజ్ ఖాన్ పేటలో శ్రీ పి. రాజమల్లయ్యగారి అధ్యక్షతన జరిగెను. ఆసభలో సంఘ ఉద్దేశములను శ్రీ టి. సాయిబణ్ణ తెలిపెను. అధ్యక్షులు శ్రీ పి. రాజమల్లయ్యగారు కురుమ కులము వెనుకబడిన జాతులలో ఒకటియని, విద్యలోను ఆర్థికముగాను ఇదిచాల వెనుకబడి ఉన్నదని వివరించిరి. యింకా సంఘాభివృద్ధి విషయాలు సంఘ ఆశయాలు గూర్చి సవిస్తరముగా తెలిపిరి.

నారాయణపేట గ్రామములో కురుమకుల సంఘస్థాపనను ప్రస్తావించిరి. దాని కార్యవర్గం ఈవిధంగా కలదు.

బుగ్గప్ప ఆలేనూరు (అధ్యక్షులు) గుండోళ్ళ కిష్టప్ప (ఉ. అధ్యక్షులు) జి. కిష్టప్ప (కార్యదర్శి) టి. సాయిబణ్ణ (కోశాధిపతి). ఇంకొక తొమ్మిదిమంది కార్యవర్గసభ్యులుగా ఎన్నికయినారు.

నాటకవ్యాపారులు

గుబ్బా బుచ్చయ్యగారి

వెంకటేశంకమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, జూన్ 3

120-శేర్లు. వల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	49-0-0	51-0-0
నెంబర్లు కొ॥	52-0-0	55-0-0
సాంబర్లు కొ॥	61-8-0	64-8-0
సాంబర్లు పా॥		
నూకలు	30-0-0	35-0-0
వరంగల్ సాం॥కొ॥	62-0-0	67-0-0
కందులు పెద్దవి	47-0-0	49-4-0
కందులు చిన్నవి	43-0-0	44-8-0
మినుములు	52-0-0	53-8-0
పెసలు		40-2-0
శెల్లం	35-0-0	40-0-0
పెసర్లు కొత్తవి	58-0-0	61-0-0
తెల్లజొన్నలు	33-0-0	37-8-0
పచ్చజొన్నలు	30-0-0	31-0-0
మిరపకాయలు	130-0-0	175-0-0
నువ్వు	48-0-0	49-0-0
పుల్లిగడ్డ కొ॥	9-0-0	13-0-0
చింతపండుకొ॥	35-0-0	43-0-0
వల్లివలువులు		37-8-0
తెల్లనువ్వులు	100-0-0	115-0-0
బోధన్ శక్కర	(సం॥13)	107-8-0
పెద్దకందిపప్పు	64-0-0	65-0-0
చిన్నకందిపప్పు	53-0-0	61-0-0
పెసగపప్పు	49-8-0	50-0-0
పెసరపప్పు	80-0-0	85-0-0
మినుపపప్పు	72-0-0	74-0-0
లంకపిండి	48-8-0	50-0-0
ఆముదాలు		59-8-0
12 శేర్ల మణుగు		
అల్లం	5-8-0	6-0-0
మొల్లిగడ్డ	5-8-0	9-0-0
పల్కు నూనె		15-6-0
ఆలుగడ్డలు	5-12-0	6-0-0

ఈప్రకారము యీరోజు అయిన దరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

అమ్మకమునకు

సికింద్రాబాద్‌లో జీరాయందు అన్ని వసతులు గల ఒక భవనము. వెల రు. 20,000/- లేక దగ్గిర విలువ. సంప్రదించండి.

Box No. 518
C/o Golkonda patrika.

ప్రకటన

విషయము:- మెడికల్ ఎడ్యుకేషన్- మెడిసిన్‌లోను యం. బి. బి. యస్. కోర్సులోను ప్రీ ప్రొఫెషనల్ కోర్సు- దరఖాస్తు పిలువబడుచున్నవి.

స్టేటు మెడికల్ కళాశాలలో ప్రవేశములకు దరఖాస్తులను పిలుస్తూ 31-5-1958 మరియు 1-6-1958 తేది గల గోలకొండ పత్రికలో ప్రకటింపబడిన ప్రకటనలో ఆంధ్రదేశపు అభ్యర్థులు వారిచే పూర్తి చేయబడిన నియమిత దరఖాస్తుఫారములను ప్రిన్సిపాల్ ఆంధ్రమెడికల్ కళాశాల విశాఖపట్నం వారికి పంపవలసినదిగా కోరబడినది. ఇప్పుడు ఇదివరలో చేయబడిన ప్రకటనను సవరిస్తూ తెలియచేయడమేమనగా ఆంధ్రఅభ్యర్థులు వారిచే నింపబడిన నియమిత దరఖాస్తుఫారములను ప్రిన్సిపాల్ గుంటూరు మెడికల్ కాలేజి, గుంటూరు వారిపేర 25-6-1958 తేదీనాటికి గాని లేక అంతకుముందు గాని అందునట్లు పంపవలెను. కాని ప్రిన్సిపాల్ ఆంధ్రా మెడికల్ కాలేజి విశాఖపట్నం వారికి పంపకూడదు.

సం కె. యస్. రావు

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్.

4 వ సంయుక్త వారము

జూ పిటర్స్

"ఉత్తమ ఇల్లాలు"

తెలుగు

తారాగణం: జెమినీగణేశన్. కె. సావిత్రి, జి వరలక్ష్మి, ఎమ్. సరోజ & ఇ. వి. సరోజ.

మినర్వా సికింద్రాబాద్. రహత్ మహల్ హైదరాబాద్.

కమల్ - హైదరాబాద్.

(Cima) రాజశ్రీ విడుదల.

Edited, Printed Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A.P)